గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక
రిపోర్టర్స్ కావలెను.
GAUTHAM NEWS
9441735522
9849440951
అనతి కాలంలోనే విశేష ప్రజాదరణ పొందుతున్న గౌతమ్ న్యూస్ తెలుగు దినపత్రికకు మరియు Gtv లో పని చేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు ,ఆర్ సీ ఇంఛార్జీలు, మండల విలేకరులు కావలెను.


# గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక


ప్రతి క్షణం ప్రజల కోసం...
24 X 7
GAUTHAM NEWS
Voice of Truth...
GAUTHAM NEWS TV

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 234, ఎడిటర్,భీముడు నాయక్ పేజీలు : 12, వెల రూ. 1, బుధవారం - 02 - అక్టోబర్ - 2024
PUBILSHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

### కుటుంబ సభ్యులు అంగీకరిస్తేనే
# ఫొటో తీయండి

**– ఫ్యామిలీ డిజిటల్ కార్డుల పంపిణీకి సంబంధించి సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు**
**డిజిటల్ కార్డులపై – అధికారులతో సీఎం సమీక్ష**
**238 ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టాలని సూచన**



హైదరాబాద్: ఫ్యామిలీ డిజిటల్ కార్డుల పంపిణీకి సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డులపై సంబంధిత అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కార్డుల పంపిణీ సమయంలో కుటుంబ సభ్యులు అంగీకరిస్తేనే కుటుంబం ఫొటోను తీయాలన్నారు. ప్రభుత్వ రికార్డుల ప్రకారం గుర్తించిన కుటుంబాన్ని నిర్ధారించాలని సూచించారు. డిజిటల్ కార్డుల కోసం సేకరించే వివరాలను అధికారులు... ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అక్టోబర్ 3 నుంచి 7 వరకు పైలట్ ప్రాజెక్టులో భాగంగా క్షేత్రస్థాయి పరిశీలన చేయాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక గ్రామం, ఒక పట్టణం చొప్పున మొత్తం 119 నియోజకవర్గాల్లో 238 ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టాలన్నారు. పైలట్ ప్రాజెక్టు అనంతరం పూర్తి నివేదిక ఇవ్వాలన్నారు. కుటుంబ సభ్యుల మార్పులు, చేర్పుల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

## తహసీల్దార్ అడిగితే చార్మినార్, హైకోర్టును కూడా కూల్చేస్తారా.. హైడ్రా చీఫ్‌పై హైకోర్టు ఆగ్రహం


2

- అమీన్‌పూర్‌లో హైడ్రా కూల్చివేతలపై హైకోర్టు విచారణ చేపట్టింది
- ఖాళీ చేయనంత మాత్రాన అత్యవసరంగా కూల్చాల్సిన అవసరం ఏముంది
- శని, ఆదివారాల్లో కూల్చివేయొద్దని గతంలో కోర్టు తీర్పులున్నాయని స్పష్టం
- పైఅధికారులను మెప్పించేందుకు చట్టవిరుద్ధంగా పనిచేయొద్దన్నారు

## తిరుమల లడ్డూ ప్రసాదంపై సుప్రీం కీలక వ్యాఖ్యలు.. అక్టోబర్ 3కు విచారణ వాయిదా


2

- ఏపీ ప్రభుత్వం తరఫున సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపించారు
- ఇరువాదనలు విన్న కోర్టు కనీసం దేవుడినైనా రాజకీయాల నుంచి దూరం పెటాలి
- స్పందించిన ధర్మాసనం ఏదైనా అనుమానం ఉన్నప్పుడు సెకండ్ ఒపీనియన్ ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు

## రెవెన్యూ వ్యవస్థ ప్రక్షాళన చేస్తాం: మంత్రి పొంగులేటి


2

- సామాన్య ప్రజలకు మేలు జరిగేలా రెవెన్యూ వ్యవస్థ ప్రక్షాళన చేయనున్నామన్న పొంగులేటి
- ఉద్యోగుల సలహాలు, సూచనలు పరిగణలోకి తీసుకుంటామన్న మంత్రి
- తహసీల్దార్ల బదిలీలపై త్వరలో ఉద్యోగ సంఘాలతో సమీక్షిస్తామని హామీ

## మంగళగిరి నియోజకవర్గం నుంచి స్కిల్ సెన్సస్ కు శ్రీకారం


2

ఏపీ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న స్కిల్ సెన్సస్ కార్యక్రమం

ఎన్నికల్లో ఇచ్చిన హామీ కార్యరూపం దాల్చుతున్న వైనం

మంగళగిరి నియోజకవర్గంతో పాటు తుళ్లూరు మండలంలో పైలట్ ప్రాజెక్టు

1,61,421 కుటుంబాల నుంచి వివరాల సేకరణ

### బీహార్‌లో వరద బీభత్సం.. బద్దలైన ఆరు బ్యారేజీలు..
## పవర్ గ్రిడ్ కంట్రోల్ రూమ్‌లోకి నీరు



**బీహార్ రాష్ట్రంలోని పలు ప్రధాన నదులు పొంగి పొర్లుతున్నాయి**

**ఇండో – నేపాల్ సరిహద్దు సమీపంలోని జిల్లాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి**

ఢిల్లీ: బీహార్‌లో తీవ్రమైన వరద సంక్షోభం నెలకొంది. ఎగువన ఉన్న నేపాల్‌లో కురుస్తున్న వర్షాల ప్రభావం బీహార్‌పై పడింది.

### మ్యాన్ ఈటర్ పాంథర్ వరుస దాడులు..
## 11 రోజుల్లో ఏడుగురు మృతి


2

ఢిల్లీ: రాజస్థాన్ ఉదయ్‌పూర్ లో మ్యాన్ ఈటర్ పాంథర్ వరుస దాడులు ఆందోళన కలిగిస్తున్నాయి. దీని దాడిలో ఇప్పటికే పలువురు ప్రాణాలు కోల్పోగా.. తాజాగా ఓ ఆలయ పూజారి ఈ పాంథర్ దాడిలో మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే.. గోంగుడా గ్రామంలో మిగతా..2లో

## పాక్ మనతో స్నేహపూర్వకంగా ఉంటే ఆ దేశాన్ని ఆర్థిక కష్టాల నుంచి గట్టెక్కించే వాళ్లం


వివరాలు 2లో..

మాతో స్నేహంగా ఉంటే మేమే ఆదుకునే వాళ్లమన్న రక్షణ మంత్రి

ఐఎంఎఫ్ ప్యాకేజ్ కన్నా పెద్ద మొత్తం ఇచ్చేవాళ్లమని వెల్లడి

ఇరుగుపొరుగుతో సత్సంబంధాలు కలిగి ఉండాలని పాక్ కు హితవు

# 'డీఎస్సీ పోస్టులకు 1:3 నిష్పత్తిలో వెరిఫికేషన్.. అక్టోబర్ 9న నియామకపత్రాలు' సీఎం రేవంత్ రెడ్డి

- సచివాలయంలో జనరల్ ర్యాంకింగ్ లిస్ట్ విడుదల చేసిన సీఎం
- 1:3 నిష్పత్తిలో అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఉంటుందని వెల్లడి
- అక్టోబర్ 9న ఎల్‌బీ స్టేడియంలో నియామకపత్రాలు అందజేస్తామన్న రేవంత్
- గ్రూప్ 1 ఫలితాలు ప్రకటించి తెలంగాణ పునర్నిర్మాణంలో వారిని కూడా భాగస్వామ్యం చేస్తాం

### 65 రోజుల్లో 11062 ఉద్యోగాల నియామ కాలు పూర్తి




హైదరాబాద్, సెప్టెంబర్ 30: తెలంగాణ డీఎస్సీ ఫలితాలు ముఖ్యమంత్రి రేవంత్ చేతుల మీదగా సోమవారం (సెప్టెంబర్ 30) విడుదలైన సంగతి తెలిసిందే. డీఎస్సీ-2024 ఫలితాల విడుదల కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మిగతా..2లో

## ఢిల్లీ విమానం ఎక్కడం..దిగడమే సరిపోతున్నది ముఖ్యమంత్రికి..!


2లో

- పల్లెలేమో నిధుల్లేక నీరసంతో తల్లడిల్లిపోతున్నాయి..!
- ఫైనాన్స్ కమిషన్ ఫండ్స్ కూడా విడుదల చేయకుండా గ్రామాలను గబ్బుపట్టిస్తున్నారు..!
- పంచాయతీల్లో పాలన గాడితప్పింది..పారిశుద్ధ్యం పడకేసింది .ప్రజలు రోగాల పాలైతున్నారు..!

# పవన్ ఇమేజ్ కు అసలుసిసలు పరీక్ష

- తిరుమల శ్రీవారి లడ్డూ విషయంలో జరిగిన అపచారంపై ప్రాయశ్చిత్త దీక్షను చేపట్టిన పవన్
- తన చేష్టలకు ఊగిపోయే అభిమానులకు తాజాగా పెద్ద పరీక్షే పెట్టారు
- తాజా ఎపిసోడ్ తో ఆయన మాటకు ఉండే ప్రభావం ఎంతన్న విషయం అందరికి అర్థమవుతుంది
- తన తాజా పిలుపుతో తనకు తానే ఒక పెద్ద పరీక్షలోకి వెళ్లిపోయారు
- స్పందన ఎంతన్న విషయంలో పవన్ ప్రాక్టికాలిటీ మిస్ అయ్యారా? అన్నదిప్పుడు చర్చ

**తాను నమ్మిన విషయాల్ని తాను మాత్రమే కాదు..లక్షలాది మంది చేయాలన్న మాట ఎంతవరకు పని చేస్తుందన్నది ప్రశ్న. తిరుమల శ్రీవారి లడ్డూ విషయంలో జరిగిన అపచారంపై ప్రాయశ్చిత్త దీక్షను చేపట్టిన పవన్.. ఇప్పుడు ఏకంగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందువులంతా పదకొండు రోజుల పాటు ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టాలని పిలుపునివ్వటం ఆసక్తికరంగా మారింది.**


2లో

అమరావతి : కొన్ని కాంబినేషన్లు అస్సలు సూట్ కావు. ఈ విషయాన్ని జనసేనాని పవన్ కల్యాణ్ మిస్ అయ్యారా? తన మాటకు.. తన చేష్టలకు ఊగి పోయే అభిమా నులకు తాజాగా పెద్ద పరీక్షే పెట్టారు. మరి.. అందులో ఆయన మాట ప్రభా వం ఎంతన్నది ఇప్పుడు మిగతా..2లో

# హైడ్రా కూల్చివేతలకు బ్రేక్.. కారణాలివే..?

హైడ్రా.. రెండు నెలలుగా దూకుడుగా ముందుకు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన డైరెక్షన్‌లో ముందుకు సాగుతోంది

గత రెండు రోజులుగా కూల్చివేతలకు బ్రేక్ వేసింది

బీఆర్ఎస్, బీజేపీలు ప్రభుత్వంపై విమర్శలు చేస్తుండడం చూస్తున్నాం




హైదరాబాద్ : హైదరాబాద్ పరిధిలోని ప్రభుత్వ ఆస్తులను కాపాడాలనే లక్ష్యంతో ఏర్పాటైన హైడ్రా.. రెండు నెలలుగా దూకుడుగా ముందుకు సాగుతోంది. ఎఫ్టీఎల్, బఫర్ జోన్లలో ఏ నిర్మాణాలు ఉన్నా వాటిని కూల్చివేస్తోంది. అలా ఇప్పటివరకు వందల సంఖ్యలో అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేసింది. ఏ లక్ష్యంతో అయితే హైడ్రా ఏర్పాటైందో.. ఆ లక్ష్యంతో దూసుకెళ్తోంది. మిగతా..2లో

# తెలంగాణ డీఎస్సీ ఫలితాల విడుదల

హైదరాబాద్ : తెలంగాణలో టీచర్ పోస్టుల భర్తీ కోసం నిర్వహించిన డీఎస్సీ పరీక్ష ఫలితాలు విడుదల అయ్యాయి. సీఎం రేవంత్ రెడ్డి సచివాలయంలో జనరల్ ర్యాంకింగ్ లిస్ట్ విడుదల చేశారు. 55 రోజుల్లోనే ఫలితాలను విడుదల చేసినట్లు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వెల్లడించారు. 1:3 నిష్పత్తిలో అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఉంటుందని తెలిపారు. అలాగే అక్టోబర్ 9వ తేదీన ఎల్బీ స్టేడియంలో నియామకపత్రాలు అందజేస్తామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గత ప్రభుత్వం పదేళ్లలో ఒకే ఒక్క డీఎస్సీ ఇచ్చిందని దుయ్యబట్టారు. అటు టీజీపీఎస్సీని ప్రక్షాళన చేశామన్న ముఖ్యమంత్రి.. త్వరలోనే గ్రూప్-1 పరీక్షలు నిర్వహించి ఫలితాలు వెల్లడిస్తామని తెలిపారు. అలాగే పాఠశాల ఫీజుల నియంత్రణపై త్వరలో కమిటీ వేస్తామన్నారు. కాగా, రాష్ట్రవ్యాప్తంగా 11,062 పోస్టుల భర్తీకి మార్చి 1న డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలైన విషయం తెలిసిందే. జులై 18 నుంచి ఆగస్టు 5వ తేదీ వరకు పరీక్షలు జరిగాయి. మొత్తం 2.45లక్షల మంది అభ్యర్థులు ఈ పరీక్షలకు హాజరయ్యారు.

## మంగళగిరి నియోజకవర్గం నుంచి స్కిల్ సెన్సస్ కు శ్రీకారం

అమరావతి : దేశంలోనే తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ లో ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న స్కిల్ సెన్సస్ ప్రాజెక్టుకు మంత్రి నారా లోకేశ్ ప్రాతినిధ్యం వహిస్తున్న మంగళగిరి నుంచి శ్రీకారం చుట్టారు. పైలట్ ప్రాజెక్టుగా మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గంతో పాటు తుళ్లూరు మండలంలో స్కిల్ సెన్సస్ చేపట్టనున్నారు. స్కిల్ సెన్సస్ కోసం 100 గ్రామ సచివాలయాల పరిధిలో సెన్సస్ సేకరణకు సంబంధించిన లాగిన్ ఇచ్చారు. 675 మంది ఎన్యుమరేటర్లు మంగళగిరి నియోజకవర్గంలో 1,35,914 గృహాలు, తుళ్లూరు మండలంలో 25,507 గృహాలు కలిపి మొత్తం 1,61,421 కుటుంబాల నుంచి స్కిల్ సెన్సస్ చేపట్టనున్నారు. ఇందుకు అవ సరమైన మొబైల్ యాప్ సిద్ధం చేశారు. ఎన్యుమరేటర్ల శిక్షణ కూడా పూర్తయింది. ఫీల్డ్ టీమ్స్ కు సహాయం చేసే ందుకు టెక్నికల్ టీమ్ లను కూడా ఏర్పాటుచేశారు. ఇప్పటికే ఎన్యుమరేటర్లు, కుటుంబాలకు సంబ ంధించిన మ్యాపింగ్ పూర్తయింది. గ్రామ సచివాలయాలు, స్కిల్ డెవల్ మెంట్ శాఖ, సీడాప్, న్యాక్ విభాగాల సిబ్బంది స్కిల్ సెన్సస్ కార్యక్రమంలో పాలుపంచుకుంటారు. ఈ కార్యక్రమాన్ని స్కిల్ డెవలప్ మెంట్ హెడ్ క్వార్టర్ నుంచి నిరంతరం పర్యవేక్షిస్తారు. పైలట్ ప్రాజెక్టులో ఏమైనా లోపాలు గమనిస్తే సరిదిద్ది రాష్ట్ర వ్యా ప్తంగా స్కిల్ సెన్సస్ ప్రక్రియను ప్రారంభిస్తారు. యువతలో నైపుణ్యాలను గుర్తించి, అవసరమైన నైపు ణ్యా భివృద్ధి అందించడం ద్వారా మెరుగైన ఉద్యోగావకాశాలు కల్పించడం స్కిల్ సెన్సస్ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం.

## తిరుమల లడ్డూ ప్రసాదంపై సుప్రీం కీలక వ్యాఖ్యలు..

### అక్టోబర్ 3కు విచారణ వాయిదా

ఢిల్లీ : తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. విచారణ జరగక ముందే కల్తీ జరిగిందని ప్రకటన చేయడం భక్తుల మనోభావాలు దెబ్బతీస్తుందని పేర్కొంది. ఈ సందర్భంగా ఇరువాదనలు విన్న కోర్టు కనీసం దేవుడినైనా రాజకీయాల నుంచి దూరం పెట్టాలని సూచించింది. దాదాపు గంటపాటు సాగిన వాదనలు విన్న కోర్టు తదుపరి విచారణను అక్టోబర్ 3వ తేదీకి వాయిదా వేసింది. తిరుమల లడ్డూలో కల్తీ జరిగిందని ఏపీ ప్రభుత్వం చేసిన ఆరోపణల మేరకు వైసీపీ రాజ్యసభ సభ్యుడు, టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి , బీజేపీ నాయకుడు , న్యాయవాది సుబ్రహ్మణ్యస్వామి తో సహ పలువురు న్యాయవాదులు సుప్రీం కోర్టులో వేసిన పిటిషన్ పై సోమవారం విచారణ జరిగింది. ఏపీ ప్రభుత్వం తరఫున సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపించారు. లడ్డూలో నాణ్యత లోపం ఉందని భక్తులు ఫిర్యాదు చేయడంతో టీటీడీ అధికారుల తనిఖీలు నిర్వహించి నెయ్యిని సరఫరా చేస్తున్న ఏఆర్ ఫుడ్స్ ట్యాంకర్లను పరిశీలించి టెస్టింగ్‌కు పంపించారని వివరించారు. అక్కడి నుంచి వచ్చిన రిపోర్టు ఆధారంగా కల్తీ జరిగిందని గుర్తించారని తెలిపారు. స్పందించిన ధర్మాసనం ఏదైనా అనుమానం ఉన్నప్పుడు సెకండ్ ఒపీనియన్ ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. నెయ్యి కల్తీ జరిగినట్టు గుర్తించిన తర్వాత , తయారైన లడ్డూలను టెస్టింగుకు పంపారా, లడ్డూలో కల్తీ జరిగిందని నిర్ధారించారా అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. కల్తీ నెయ్యితో లడ్డూలు తయారు చేసినట్లు ఆధారాలు లేవని స్పష్టం చేశారు. మైసూర్, గజియాబాద్ ల్యాబ్‌ల నుంచి ఎందుకు సెకండ్ ఒపీనియన్ తీసుకోలేదుని, నెయ్యి కల్తీ జరిగినట్లు సాక్ష్యం చూపించాలని ఆదేశించారు.

## బీహార్‌లో వరద బీభత్సం.. బద్దలైన ఆరు బ్యారేజీలు..

## పవర్ గ్రిడ్ కంట్రోల్ రూమ్‌లోకి నీరు

మొదటి పేజి తరువాయి

ముఖ్యంగా ఇండో - నేపాల్ సరిహద్దు సమీపంలోని జిల్లాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. వేలాది మంది నిరాశ్రయులయ్యారు. మౌలిక సదుపాయాలు, వ్యవసాయ భూములకు తీవ్ర నష్టం వాటిల్లింది. బీహార్ రాష్ట్రంలోని పలు ప్రధాన నదులు పొంగి పొర్లుతున్నాయి. గత మూడు రోజులుగా ఎగువన ఉన్న నేపాల్‌లో భారీ వర్షాలు కురుస్తున్న విషయం తెలిసిందే. దీంతో ఆ వరదంతా దిగువన బీహార్ రాష్ట్రంలోని నదుల్లోకి వచ్చి చేరింది. దీంతో రాష్ట్రంలో వరదల సంభవించాయి. కోసి, గండక్, బాగ్మతి సహ ప్రధాన నదులు పొంగి పొర్లుతున్నాయి. ఆదివారం ఆరు బ్యారేజీలు బద్దలవడంతో సమీపంలోని గ్రామాలు వరద ముంపునకు గురయ్యాయి. ఆదివారం సాయంత్రం సీతామర్హి జిల్లాలో కనీసం నాలుగు చోట్ల బాగ్మతి నది కరకట్ట తెగిపోయింది. పశ్చిమ చంపారన్, షెయోహర్ జిల్లాల్లో కట్టలు కూడా తెగిపోయాయి. పశ్చిమ చంపారన్‌లోని గండక్ నది ఉధృతితో వాల్మీకి టైగర్ రిజర్వ్‌లోకి పెద్ద ఎత్తున వరద నీరు వచ్చి చేరింది. ముజఫర్‌పూర్‌లోని పవర్ గ్రిడ్ కంట్రోల్ రూమ్‌లోకి వరద నీరు ప్రవేశించింది. దీంతో ఏ క్షణంలోనైనా విద్యుత్ సరఫరా నిలిచిపోవచ్చని అధికారులు ముందస్తుగా హెచ్చరించారు. అదే జరిగితే దాదాపు 43 వేల మంది అంధకారంలోకి వెళ్లిపోయే ప్రమాదం ఉంది. తూర్పు చంపారన్, గోపాల్ గంజ్, అరారియా, సుపాల్, కతిహార్, పూర్నియా సహ పలు జిల్లాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. రంగంలోకి దిగిన 12 ఎన్డీఆర్ఎఫ్ బృందాలు, 22 ఎస్డీఆర్ఎఫ్ బృందాలు ప్రస్తుతం రాష్ట్రంలో సహాయక చర్యల్లో పాల్గొంటున్నాయి. మరోవైపు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు, ఆకస్మిక వరదలు సంభవించే అవకాశం ఉందని వాతావరణ శాఖ ఇప్పటికే హెచ్చరించింది. ఈమేరకు పలు జిల్లాలకు అలర్ట్ జారీ చేసింది.

## మ్యాన్ ఈటర్ పాంథర్ వరుస దాడులు..

## 11 రోజుల్లో ఏడుగురు మృతి

మొదటి పేజి తరువాయి

గత కొంత కాలంగా మ్యాన్ ఈటర్ పాంథర్ వరుస దాడులకు పాల్పడుతోంది. ఆదివారం రాత్రి కూడా ఓ ఆలయ పూజారిపై దాడి చేసింది. పూజారి మహరాజ్ విష్ణు గిరి ఆదివారం రాత్రి ఆలయంలో నిద్రిస్తున్న సమయంలో దాడి చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ దాడిలో అతను అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు చెప్పారు. తాజా దాడితో గత 11 రోజుల్లో ఇది ఏడో మరణం అని వెల్లడించారు. మరోవైపు పాంథర్ వరుస దాడులతో స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో రంగంలోకి దిగిన అటవీ శాఖ అధికారులు స్థానిక పోలీసుల సాయంతో ఆ ప్రాంతంలో ఉచ్చులు బిగించారు. మరోవైపు పాంథర్ వరుస దాడుల నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యగా అనేక పాఠశాలలను అధికారులు మూసివేయాలని ఆదేశించారు. ప్రజలు సైతం సాయంత్రం వేళల్లో తమ ఇళ్లను వదిలి వెళ్లొద్దని, గుంపులుగా మాత్రమే బయటకు వెళ్లాలని సూచించారు. తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు వెళ్లాల్సి వస్తే.. తమ వెంట ఆయుధాలుగా కర్రలు లేదా ఇతర వస్తువులను తీసుకెళ్లాలని సూచించారు. ఇదిలా ఉండగా.. ఇప్పటి వరకూ జరిగిన అన్ని ఘటనల్లో ఒకే పాంథర్ దాడి చేసిందా లేక గుంపుగా ఉన్నాయా అన్నదానిపై స్పష్టత లేదు. అయితే, అన్ని సందర్భాల్లో జంతువు కదలికలు, దాడి స్వభావం ఒకే విధంగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఆ మ్యాన్ ఈటర్ పాంథర్‌ను బంధించేందుకు అటవీ అధికారులు చర్యలు చేపట్టారు.

## ఢిల్లీ విమానం ఎక్కడం..దిగడమే సరిపోతున్నది ముఖ్యమంత్రికి..!



హైదరాబాద్ :మరోవైపు, కేసీఆర్ ప్రవేశపెట్టిన ఆసరా పథకం అవ్వా తాతలకే కాదు చివరకు గ్రామ పనులకు కూడా ఆసరైతున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా పోతుగల్‌లో 200 మంది పింఛన్ దారులు (వృద్ధులు) రూ.20 చొప్పున రూ.2 వేలు పోగేసి షాద్‌నగర్-చేవెళ్ల రహదారిపై ఏర్పడిన గుంతలను పూడ్చారు. ఈ నేపథ్యంలో కేసీఆర్ ఆసరా పథకం అసరవుతున్నదని ఎక్స్ వేదికగా కేటీఆర్ అన్నారు. రోడ్లు వేయడానికి కూడా రాష్ట్ర ప్రభుత్వం వద్ద నిధులు లేవా అని ప్రశ్నించారు. మాజీ సర్పంచుల సంగతి సరే చివరకు పంచాయతీ కార్యదర్శులు కూడా అప్పులపాలు కావల్సిందేనా రేవంత్ అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలని, అలాంటి గ్రామాలను అభివృద్ధి చేయాలని కేసీఆర్ ప్రభుత్వం పల్లె ప్రగతి కార్యక్రమం చేపట్టిందని గుర్తుచేశారు. అంతటి గొప్ప కార్యక్రమం పల్లె ప్రగతిని అటకెక్కించారా మహానుభావ అంటూ విమర్శించారు. ఆసరా పెన్షన్లు వృద్ధులకు సరైన సమయానికి అందక అల్లాడుతుంటే దాచుకున్న డబ్బుతో తప్పని పరిస్థితుల్లో రోడ్లు వేస్తున్నారని చెప్పారు. ఆసరా పెన్షన్‌తో దాతలుగా సహాయం చేస్తే తప్ప రోడ్లు వేయలేని పరిస్థితి నెలకొన్నదని వాపోయారు. ఎందుకు మీ పాలన, కొంచెం కూడా సిగ్గు అనిపిస్త లేదా అని విమర్శించారు. నమస్తే తెలంగాణ పత్రికలో ఆదివారం (సెప్టెంబర్ 29) ప్రచురితమైన వార్త క్లిపింగ్‌ను ట్వీట్ చేస్తూ.. ఈ చిత్రం చూసి తలకాయ ఎక్కడ పెట్టుకుంటావో ఆలోచించుకో అంటూ ఫైర్ అయ్యారు.

# లోకేష్ కి పెద్ద పని చెప్పిన చంద్రబాబు!



అమరావతి: తెలుగుదేశం కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు సీఎం అయితే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్. ఆయన మిత్ర పక్ష నేత. అలా ఆయనకు సమాదరణ లభిస్తోంది. అయితే తెలుగుదేశంలో బాబు డిప్యూటీ ఎవరూ అంటే కచ్చితంగా రెండవ మాట లేకుండా లోకేష్ బాబు అని చెప్పాల్సిందే. ఎందుకంటే బాబు పార్టీకి జాతీయ అధ్యక్షుడు అయితే లోకేష్ బాబు జాతీయ ప్రధాన కార్యదర్శి. బాబు సీఎం అయితే లోకేష్ కూడా ఆయనకు అన్ని విధాలుగా సహకరించే తరువాత స్థానంలో ఉన్నారు అని అంటారు. ఇక లోకేష్ అటు ప్రభుత్వంలోనూ ఇటు పార్టీలోనూ అతి ముఖ్య పాత్ర పోషిస్తున్నారు అని చెబుతారు. ఆయన ప్రమేయం లేకుండా ఏదీ జరగదు అని అంటారు. మంత్రివర్గ సమావేశాలు జరిగితే చంద్రాబాబుకు కుడువైపున మొదటి సీటులో డిప్యూటీ సీఎం గా పవన్ కళ్యాణ్ ఉంటే ఎడమ వైపున మొదటి సీటులో నారా లోకేష్ కనిపిస్తారు. ఆ తరువాత ప్లేస్ లోనే మిగిలిన మంత్రులు ఉంటారు ఇక ప్రోటోకాల్ ప్రకారం చూస్తే మూడు ప్రధాన శాఖలు టాప్ త్రీ గా వస్తాయని చెబుతారు. ముఖ్యమంత్రి తరువాత వెంటనే నంబర్ టూ ఎవరు అంటే ఆర్థిక మంత్రి వస్తారు. ఆ తరువాత హోం మంత్రి వస్తారు, మూడవ ప్లేస్ లో రెవిన్యూ మంత్రి ఉంటారు. ఆ తరువాత పంచాయతీ రాజ్, శాసన సభా వ్యవహారాలు మునిసిపల్ శాఖ వంటివి వస్తాయని అంటారు. అయితే ఇపుడు చూస్తే ఆ శాఖలను నిర్వహిస్తున్న వారు అంతా వెనక వరసలోనే ఉంటున్నారు. ఇక్కడ రాజకీయంగా పవన్ లోకేష్ కీలకం కాబట్టి వారికే ప్రయారిటీ ఇస్తున్నారు అని అంటున్నారు. ప్రతీ శాఖకు సంబంధించిన అంశాలను ఆ మంత్రి మాట్లాడుతారు. అయితే ఒక్క ముఖ్యమంత్రికి మాత్రం అన్ని శాఖల మీద మాట్లాడే పూర్తి స్వేచ్ఛ ఉంది. ఎందుకు అంటే రాజ్యాంగం ప్రకారం ఆయనే మంత్రి మండలికి అధిపతి కాబట్టి. ఇక ఇపుడు చూస్తే అన్ని శాఖల గురించి అన్ని సమస్యల గురించి అటు పవన్ ఇటు లోకేష్ కూడా మాట్లాడుతున్నారు అని గుర్తు చేసుకోవాల్సి ఉంది. దేవాదాయ శాఖ పరిధిలోకి వచ్చే తిరుమల లడ్డూ వివాదం గురించి పవన్ లోకేష్ ఇద్దరూ మాట్లాడారు. దీని మీద సీపీఐ రామక్రిష్ణ కూడా ఎత్తి చూపారు. సీఎం దేవాదాయ మంత్రి మాట్లాడాల్సిన శాఖల గురించి పవన్ కి ఎందుకు అని కూడా ప్రశ్నించారు మరో వైపు చూస్తే లోకేష్ ప్రాధాన్యత అంతకంతకు ప్రభుత్వంలో పెరుగుతోంది. దాంతో ఆయనకు ఇపుడు మరింత ప్రాముఖ్యతను కల్పిస్తూ చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. అదేంటి అంటే కన్సల్టేటివ్ ఫోరం చైర్మన్ గా లోకేష్ ని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. సీఐఐ భాగస్వామ్యంతో కన్సల్టేటివ్ ఫోరం ఏర్పాటు చేస్తూ దాని బాధ్యతలు లోకేష్ కి అప్పగించారు. రెండేళ్ల కాల వ్యవధితో పనిచేసే దీనికి చైర్మన్ గా లోకేష్ వ్యవహరిస్తారు. ఈ ఫోరం లక్ష్యం ఏంటి అంటే పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా చేసుకుంటుంది. ప్రభుత్వానికి పారిశ్రామికవేత్తలకు మధ్య అనుసంధానకర్తగా ఇది పనిచేస్తుంది. ప్రభుత్వ శాఖలను ఆర్టీజీఎస్ శాఖ కో ఆర్డినేట్ చేస్తుంది. అంటే లోకేష్ కి చాలా పెద్ద పనినే బాబు అప్పగించారు అన్న మాట. ఏపీలో పెట్టుబడులు తెస్తామని చంద్రబాబు ముందు నుంచి చెబుతూ వస్తున్నారు. ఇపుడు ఆ బాధ్యతలను కుమారుడు కీలక శాఖలను మంత్రి అయిన లోకేష్ చేతిలోనే పెట్టారు. మరి ఈ కొత్త పదవిలో లోకేష్ తన సత్తా చాటుకుని పరిశ్రమలను ఏపీకి రప్పించాల్సి ఉంటుంది. ఆ విధంగా ఆయన సమర్థతతో పాటు ఫ్యూచర్ ఆఫ్ ఏపీగా కూడా ఆయన ఉండే చాన్స్ ఉంటుంది అని అంటున్నారు.

# పవన్ ఇమేజ్ కు అసలుసిసలు పరీక్ష

మొదటి పేజి తరువాయి

పెద్ద ప్రశ్నగా మారింది. ఇప్పుడున్న కాలంలో ప్రతి అంశానికి ఒక కొలత ఉంటుంది. దానికి తగ్గట్లే స్పందన ఉంటుంది. ఒక క్రేజ్ ఉన్న హీరో నుంచి విడుదలయ్యే భారీ సినిమా కోసం తెల్లవారు జామున మూడు గంటలకు లేచి.. నాలుగు గంటలకు సినిమా చూసేందుకు.. చిన్నా.. పెద్దా అన్న తేడా లేకుండా థియేటర్ వైపు పరుగులు తీస్తారు. అదే అభి మానులు ఫలానా పండుగ రోజున తెల్లవారుజామున మూడు గంటలకు లేచి.. చన్నీళ్లతో స్నానం చేసి.. కాళ్లకు చెప్పులు లేకుండా గుడికి వెళ్లి.. ప్రదక్షిణాలు చేయాలని చెబితే.. ఎంత మంది రియాక్టు అవుతారు? అన్న ప్రశ్నకు సమాధానం ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అందరికి తెలిసిందే. ఇప్పుడు పవన్ అలాంటి పనే చేశారు. తాను నమ్మిన విషయాల్ని తాను మాత్రమే కాదు..లక్షలాది మంది చేయాలన్న మాట ఎంతవరకు పని చేస్తుందన్నది ప్రశ్న. తిరుమల శ్రీవారి లడ్డూ విషయంలో జరిగిన అపచారంపై ప్రాయశ్చిత్త దీక్షను చేపట్టిన పవన్.. ఇప్పుడు ఏకంగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందువులంతా పదకొండు రోజుల పాటు ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టాలని పిలుపునివ్వటం ఆసక్తికరంగా మారింది. తాజా ఎపిసోడ్ తో ఆయన మాటకు ఉండే ప్రభావం ఎంతన్న విషయం అందరికి అర్థమవుతుందని చెబుతున్నారు.

మిగిలిన అంశాలకు హిందువలకు.. వారి దేవుడి గురించి.. నమ్మకాల నుంచి.. ధర్మం గురించి చెబితే దాన్ని ఎంత సీరియస్ గా తీసుకుంటారన్న విషయంపై పవన్ కల్యాణ్ కు అవగాహన లేనట్లుంది. తన తాజా పిలుపుతో తనకు తానే ఒక పెద్ద పరీక్షలోకి వెళ్లిపోయారు. హిందువులంతా దీక్షకు నడుం బిగించాలని పిలుపునిచ్చిన తర్వాత.. ఆ మాటకు పెద్దగా స్పందన లేకపోతే జరిగే నష్టం పవన్ కల్యాణ్ కా? లేదంటే సనాతన ధర్మానికా? అన్నది చూస్తే.. ఎవరికి తోచిన విదంగా వారు అన్వయించుకుంటారని మాత్రం చెప్పొచ్చు. అలా అని హిందువుల భక్తి ఉండదా? నమ్మకం ఉండదా? అన్న ప్రశ్నలు వేస్తే.. ఉండదని ఎవరూ చెప్పరు. కానీ.. తాము నమ్మే ధర్మానికి సంబంధించి ఫలానా పని చేయాలని చెప్పటాన్ని వారు జీర్ణించుకోరు. దేవుడ్నినమ్మటం అంటే.. రోజు గుడికి వెళ్లి.. స్వామి వారి దర్శనం చేసుకోవటం మాత్రమేనా? అన్న ప్రశ్నను సంధిస్తారు. ఇదే వ్యక్తులు.. పరీక్షలప్పుడు.. తాము ఏదైనా పెద్ద సమస్యలో ఇరుక్కున్నప్పుడు మాత్రం.. నిత్యం గుర్తుకు రాని దేవుడు.. అప్పుడు.. ఆ టైంలో మాత్రం పదే పదే గుర్తుకు వస్తాడు. అలాంటి మైండ్ సెట్ ఉన్న వారితో.. సనాతన ధర్మ పరిరక్షణ కోసం.. తిరుమల శ్రీవారికి క్షమాపణలు చెప్పుకునేందుకు దీక్ష చేపట్టాలని కోరటం.. దానికి స్పందన ఎంతన్న విషయంలో పవన్ ప్రాక్టికాలిటీ మిస్ అయ్యారా? అన్నదిప్పుడు చర్చ. ఇలాంటి పిలుపులు ఇచ్చే వేళలో.. ప్రాక్టికల్ పరిస్థితుల్ని పరిగణలోకి తీసుకుంటే బాగుంటుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. అయినప్పటికి పవన్ పిలుపునకు ఎంతటి స్పందన ఉంటుందన్న ది కూడా ఆసక్తికరమే అవుతుంది.

## 'డీఎస్సీ పోస్టులకు 1:3 నిష్పత్తిలో వెరిఫికేషన్.. అక్టోబర్ 9న నియామకపత్రాలు' సీఎం రేవంత్ రెడ్డి

మొదటి పేజి తరువాయి

11,062 టీచర్ ఉద్యోగాల భర్తీకి విశేష కృషి చేసిన అధికారులకు నా అభినందనలు. 1:3 ప్రాతిపదికన ఫలితాలు ఫలితాలు విడుదల చేసాం. దసరా లోపు ఫైనల్ నియామకాలు పూర్తి చేస్తాం. అంతా సవ్యంగా జరిగితే అక్టోబర్ 9న ఎల్బీ స్టేడియంలో నియామక పత్రాలు అందిస్తాం. గత ప్రభుత్వం పదేళ్లలో ఒకే ఒక సారి డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చింది. పదేళ్లలో వాళ్లు చేపట్టిన ఉపాధ్యాయ నియామకాలు కేవలం 7,857 మాత్రమే. విద్యను అందుబాటులోకి తీసుకురావాలన్న ఆలోచన గత ప్రభుత్వానికి లేదు. మేం అధికారంలోకి రాగానే ఉపాధ్యాయ నియామకాల ప్రక్రియ మొదలు పెట్టాం. విద్యకు మా ప్రభుత్వం తొలి ప్రాధాన్యత ఇస్తుంది. నిర్వహణ నుంచి నియామకాల వరకు 65 రోజుల్లో 11062 ఉద్యోగాల నియామకాలు పూర్తి చేస్తున్నాం. ఇది విద్యపై మా ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి. తెలంగాణలో పేదలకు విద్యను అందుబాటులోకి తీసుకురావాలన్నదే మా ఆకాంక్ష.

అధికారంలోకి వచ్చిన 30 రోజుల్లోనే 30వేల ఉద్యోగాల నియామక పత్రాలు అందించాం. నిరుద్యోగులను దృష్టిలో ఉంచుకుని టెట్ నిర్వహణ తర్వాతే డీఎస్సీ నిర్వహించాం. టీజీపీఎస్సీని ప్రక్షాళన చేసాం. త్వరలోనే గ్రూప్ 1 ఫలితాలు ప్రకటించి తెలంగాణ పునర్నిర్మాణంలో వారిని కూడా భాగస్వామ్యం చేస్తాం. మొదటి ఏడాదిలోనే 60 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేసి నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తున్నాం.

టీచర్ ఉద్యోగం కేవలం ఒక ఉద్యోగం కాదు.. అది ఒక భావోద్వేగం. గత పదేళ్లలో విద్య నిర్లక్ష్యానికి గురైంది. మేం వచ్చాక విద్యాశాఖకు నిధుల కేటాయింపు పెంచాం. భవిష్యత్ లో నిధులు కేటాయిస్తాం. గత ప్రభుత్వం స్కూళ్లలో మౌలిక వసతులు కల్పించలేదు. అందుకే మా ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తోంది. 100 నియోజకవర్గాల్లో 20 నుంచి 25 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నాం. పైలట్ ప్రాజెక్టుగా కొడంగల్ మధిరలో ఏర్పాటు చేస్తున్నాం. గత ప్రభుత్వం టీచర్ల పదోన్నతులు, బదిలీలు చేపట్టలేదు. మా ప్రభుత్వం వివాదాలకు తావు లేకుండా బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ పూర్తి చేసింది. కొన్ని రాజకీయ పార్టీల మీడియాలు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులపై మాపై దుష్ప్రచారం చేస్తున్నాయి. పదేళ్లు ప్రభుత్వంలో ఉన్నవాళ్లు బాధ్యతారాహిత్యంగా వ్యవహరించారు. అందుకే ఈ ఉపద్రవం వచ్చింది. వాటన్నింటిని పరిష్కరించుకుంటూ మేం ముందుకెళుతున్నాం. విద్యపై పెట్టేది ఖర్చు కాదు.. పెట్టుబడి అని మేం భావిస్తున్నాం. విద్యార్థుల సంఖ్యతో ప్రమేయంలేకుండా ప్రభుత్వ పాఠశాలలు నిర్వహిస్తాం. పేదలకు విద్య అందించడమే మా విధానం. పాఠశాల ఫీజుల నియంత్రణపై త్వరలో కమిటీ వేస్తామని సీఎం రేవంత్ ఈ సందర్భంగా తెలిపారు.

## హైడ్రా కూల్చివేతలకు బ్రేక్.. కారణాలివే..?

మొదటి పేజి తరువాయి




ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన డైరెక్షన్‌లో ముందుకు సాగుతోంది. అయితే.. హైడ్రా ఏర్పాటు నుంచి రెండు నెలల కాలంలో ఏనాడూ కూల్చివేతలకు బ్రేక్ ఇవ్వలేదు. కానీ.. ఇప్పుడు ఒక్కసారిగా హైడ్రా వెనక్కి తగ్గింది. గత రెండు రోజులుగా కూల్చివేతలకు బ్రేక్ వేసింది. దీనికి పలు కారణాలు ఉన్నట్లుగా తెలుస్తోంది. హైడ్రా కూల్చివేతలతో చాలా మంది ప్రజలు రోదించడం చూశాం. ఇటీవల ఆ వీడియోలు సోషల్ మీడియాలోనూ బాగా వైరల్ అయ్యాయి. అటు ప్రతిపక్షాలు సైతం హైడ్రా కూల్చివేతలపై గగ్గోలు పెడుతున్నాయి. బీఆర్ఎస్, బీజేపీలు ప్రభుత్వంపై విమర్శలు చేస్తుండడం చూస్తున్నాం. దాంతో వారి వ్యాఖ్యలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దాంతో హైడ్రాపై చాలా వరకు వ్యతిరేకత వచ్చింది. సోషల్ మీడియాలోనూ చాలా వరకు నెగెటివ్ కామెంట్స్ వచ్చి పడ్డాయి. మరోవైపు.. మూసీ ప్రక్షాళన పేరిట అక్కడి వారిని ఖాళీ చేయాలనే ప్రయత్నం నడుస్తోంది. దాంతో అక్కడి వారు తీవ్ర నిరసన తెలుపుతున్నారు. ఇప్పటికే పలువిధాలా నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఇటీవల బీఆర్ఎస్ ఆఫీసుకు కూడా చేరుకున్నారు. అక్కడి నుంచి బీఆర్ఎస్ మద్దతు కోరారు. ఇక ఇప్పుడు ఆ బాధితులకు ప్రతిపక్షాలు కూడా తోడయ్యాయి. ఈ క్రమంలో వారిని టచ్ చేస్తే వారి నుంచి మరిన్ని నిరసనలు ఎదుర్కోక తప్పదు. ఈ పరిణామాల మధ్య కూల్చివేతలకు కాస్త విరామం ఇవ్వాలని హైడ్రా నిర్ణయానికి వచ్చినట్లుగా తెలుస్తున్నది. అటు హైకోర్టు నుంచి కూడా బాధితులకు అనుకూలంగా పలు తీర్పులు వచ్చాయి. బాధితుల ఆక్రందనలు, నిరసనల నేపథ్యంలో ప్రభుత్వ విభాగాలు సైతం పునరాలోచనలో పడ్డాయి. మూసీ పరిధిలో ఇప్పటికే చాలా వరకు ఇళ్లకు మార్కింగ్ చేశారు. మరికొన్నింటికి చేయాల్సి ఉంది. కానీ.. ఇప్పుడు అధికారులు వాటి జోలికి పోవడం లేదు. కాస్త విరామం తీసుకొని ప్రజా ఫిర్యాదులపై సమగ్ర పరిశీలన చేసేందుకు సిద్ధమైనట్లుగా తెలుస్తోంది. ప్రత్యేకించి జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, స్థానిక మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల అనుమతులు ఉన్న వాటిపై స్టడీ చేసి చర్యలు తీసుకోవాలనుకుంటున్నట్లు సమాచారం.

## రెవెన్యూ వ్యవస్థ ప్రక్షాళన చేస్తాం: మంత్రి పొంగులేటి

హైదరాబాద్ : రాష్ట్రంలో సామాన్య ప్రజలకు మేలు జరిగేలా రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శామీర్‌పేటలోని నల్సార్ యూనివర్శిటీలో ఆదివారం 33 జిల్లాల తహసీల్దార్లతో ఆయన ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు కీలక సూచనలు చేశారు. ప్రభుత్వ భూమి అంగుళం కూడా ఆక్రమణకు గురి కాకుండా చూడాలని మంత్రి ఆదేశించారు. రెవెన్యూ ఉద్యోగులకు ట్రైనింగ్ సెంటర్‌లు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. గ్రామ, మండల స్థాయిలో ఉండే సమస్యలు, ప్రత్యక్షంగా పరోక్షంగా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకునేందుకు ఈ ముఖాముఖి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రెవెన్యూ చట్టాల సవరణకు రెవెన్యూ అధికారులు ఇచ్చే సలహాలు, సూచనలను పరిగణనలోకి తీసుకుంటామని మంత్రి తెలిపారు. ప్రభుత్వంలోని అన్ని శాఖలకంటే రెవెన్యూ శాఖ ప్రత్యేకమైనదని, అన్ని సందర్భాల్లో రెవెన్యూ సిబ్బంది ప్రత్యేక పాత్ర పోషిస్తారని చెప్పారు. రెవెన్యూ ఉద్యోగుల సమస్యలను సానుకూలంగా పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. తహసీల్దార్ల బదిలీలపై త్వరలో ఉద్యోగ సంఘాలతో సమీక్షిస్తామని చెప్పారు. ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు జోడెడ్లలా పని చేసి ప్రజలకు ఉత్తమ సేవలందిస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని సూచించారు.

## తహసీల్దార్ అడిగితే చార్మినార్, హైకోర్టును కూడా కూల్చేస్తారా.. హైడ్రా చీఫ్‌పై హైకోర్టు ఆగ్రహం




హైదరాబాద్: హైడ్రా తీరుపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. భవనాన్ని 48 గంటల్లో ఖాళీచేయాలని నోటీసు ఇచ్చి 40 గంటల్లో ఎలా కూల్చుతారని ప్రశ్నించింది. చట్టవ్యతిరేకంగా పనిచేస్తే ఇంటికెళ్తారని హెచ్చరించింది. అమీన్‌పూర్‌లో హైడ్రా కూల్చివేతలపై హైకోర్టు విచారణ చేపట్టింది. హైడ్రా కమిషనర్ రంగనాథ్ వర్చువల్‌గా కోర్టుకు హాజరయ్యారు. కాగా, కోర్టుకు హాజరైన అమీన్‌పూర్ తహసీల్దార్ కూల్చివేతలపై వివరణ ఇచ్చారు. దీనిపై న్యాయమూర్తి అసంతృప్తి వ్యక్తం చేశారు. తహసీల్దార్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. శని, ఆదివారాలు, సూర్యాస్తమయం తర్వాత కూల్చివేతలు ఎందుకని ప్రశ్నించారు. సెలవుల్లో ఎందుకు నోటీసులు ఇచ్చి, అత్యవసరంగా కూల్చివేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖాళీ చేయనంత మాత్రాన అత్యవసరంగా కూల్చాల్సిన అవసరం ఏముందన్నారు. శని, ఆదివారాల్లో కూల్చివేయొద్దని గతంలో కోర్టు తీర్పులున్నాయని స్పష్టం చేశారు. కోర్టు తీర్పుల విషయం కూడా తెలియదా అని తహసీల్దార్‌ను ప్రశ్నించారు. పైఅధికారులను మెప్పించేందుకు చట్టవిరుద్ధంగా పనిచేయొద్దన్నారు. ఇల్లు కూల్చే ముందు యజమానికి చివరి అవకాశం ఏమైనా ఇచ్చారా అని ప్రశ్నించారు. చనిపోయే వ్యక్తిని కూడా చివరికోరిక అడుగుతారు కదా అని నిలదీశారు. పొలిటికల్ బాస్‌లను సంతృప్తి పరిచేందుకు పనిచేయొద్దన్నారు. ఆదివారం మీరు ఎందుకు పనిచేయాలని అధికారులను ప్రశ్నించారు. చట్టవ్యతిరేకంగా పనిచేస్తే ఇంటికెళ్తారు జాగ్రత్త అని హెచ్చరించారు. ప్రభుత్వ ఆస్తుల రక్షణ పేరుతో అమాయకులను ఇబ్బందులకు గురిచేస్తారా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం కూల్చివేతలు హైకోర్టు తీర్పునకు వ్యతిరేకమని తెలియదా అంటూ హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు న్యాయమూర్తి ప్రశ్నించారు. అమీన్‌పూర్‌పైనే మాట్లాడాలని, కావూరిహిల్స్ గురించి అడగలేదంటూ కోర్టు అడిగిన ప్రశ్నలకే సమాధానం ఇవ్వాలని.. జంప్ చేయొద్దని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో విజ్ఞప్తి మేరకు చర్యలు తీసుకున్నామన్నా రంగనాథ్ వివరణపై అసహనం వ్యక్తం చేశారు. ఎమ్మార్వో అడిగితే గుడ్డిగా చర్యలు తీసుకుంటారా అని ప్రశ్నించారు. ఎమ్మార్వో అడిగితే చార్మినార్, హైకోర్టును కూడా కూల్చేస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైడ్రాకు ఇదే విధంగా ముందుకు వెళ్తే స్టే ఇవ్వాల్సి వస్తుందన్నారు. కూల్చివేతలు తప్ప వేరే పాలసి లేదని, ఇది ప్రజల అభిప్రాయమన్నారు. ఈ సందర్భంగా కోర్టులను ఎంతో గౌరవిస్తున్నామని న్యాయమూర్తికి రంగనాథ్ తెలిపారు. మూసీపై కూడా 20 లంచ్‌మోషన్ పిటిషన్లు దాఖలయ్యాయని న్యాయమూర్తి వెల్లడించారు. ప్రభుత్వ వ్యవస్థల మధ్య సమన్వయం లేదని చెప్పారు. ఇది అరుదైన కేసుగా భావించే అధికారులను విచారణకు పిలిచామన్నారు. అక్రమ నిర్మాణాలు అనిపిస్తే సీజ్ చేయవచ్చు కదా అన్నారు. హైడ్రా ఏర్పాటు అభినందనీయమేనని, పనితీరే అభ్యంతరకమన్నారు. అమీన్‌పూర్ ఎమ్మార్వో, హైడ్రా కమిషనర్ తీరు అసంతృప్తికమరని చెప్పారు. ఎఫ్‌టీఎల్ నిర్ధారించకుండా అక్రమాలు అని ఎలా తేలుస్తారన్నారు. సబ్‌రిజిస్ట్రార్ రిజిస్ట్రేషన్ చేస్తేనే సామాన్యులు ఇండ్లు నిర్మిస్తున్నారు. స్థానిక సంస్థ అనుమతి ఇస్తేనే ఇండ్లు నిర్మించుకుంటున్నారు. ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయ లోపంతో సామాన్యులు నష్టపోవాల్సి వస్తున్నది. ఒక్కరోజులో హైదరాబాద్‌ను మార్చాలనుకోవడం సరికాదన్నారు. ప్రభుత్వ జీవో ప్రకారం హైడ్రాకు ఎన్నో విధులు ఉన్నాయని, మిగతావి పట్టించుకోకుండా కూల్చివేతలపైనే దృష్టిపెట్టారని పేర్కొన్నారు. ట్రాఫిక్ సమస్యపైనా హైడ్రాకు బాధ్యత ఉందన్నారు. ట్రాఫిక్ గురించి ఏమాత్రం పట్టించుకోవట్లేదన్నారు. మాదాపూర్‌లో ప్రయాణం ఎంత సమయం పడుతుందో తెలుసు కాదా అని ప్రశ్నించారు. నిబంధనలు పాటించకుంటే హైడ్రా ఏర్పాటు జీవోపై స్టే ఇవ్వాల్సి వస్తుందన్నారు. అమీన్‌పూర్ కూల్చివేతలపై విచారణ 15కు వాయిదా వేశారు. అప్పటివరకు యథాతథస్థితి కొనసాగించాలని హైడ్రా, అమీన్‌పూర్ తహసీల్దార్‌కు ఆదేశించారు. కౌంటర్లు దాఖలు చేయాలన్నారు.

## పాక్ మనతో స్నేహపూర్వకంగా ఉంటే ఆ దేశాన్ని ఆర్థిక కష్టాల నుంచి గట్టెక్కించే వాళ్లం



ఢిల్లీ: స్నేహితులను మార్చుకోగలం కానీ ఇరుగుపొరుగును మార్చుకోలేమంటూ మాజీ ప్రధాని వాజ్ పేయీ చెప్పేవారని రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ గుర్తుచేశారు. ఆదివారం జమ్మూ కశ్మీర్ లో జరిగిన బీజేపీ ఎన్నికల ర్యాలీలో ఆయన మాట్లాడుతూ.. పాకిస్థాన్, భారత్ సంబంధాలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టాడుతున్న పాక్.. అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) ని ఆర్థిక సాయం కోసం అడుగుతోందని చెప్పారు. భారత్ తో సత్సంబంధాలు కలిగి ఉంటే పాక్ ను తామే ఆదుకునే వాళ్లమని చెప్పారు. ఐఎంఎఫ్ ను పాక్ అడిగిన ప్యాకేజీ కన్నా కేంద్ర ప్రభుత్వం జమ్మూ కశ్మీర్ అభివృద్ధికి కేటాయించిన ప్యాకేజీ ఎక్కువని తెలిపారు. పాక్ మనతో స్నేహపూర్వకంగా ఉంటే ఆ దేశం ఇప్పుడు ఎదుర్కొంటున్న ఆర్థిక కష్టాల నుంచి గట్టెక్కించే వాళ్లమని వివరించారు. పాకిస్థాన్ తో సత్సంబంధాలు నెలకొల్పేందుకు భారత ప్రభుత్వం చేసిన అన్ని ప్రయత్నాలు విఫలమయ్యాయని చెప్పారు. ఉగ్రవాద కార్యకలాపాలను మానుకొమ్మని, ఉగ్రవాదులను ప్రోత్సహించవద్దని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంతో పాటు గతంలో ఇతర ప్రభుత్వాలు కూడా పాక్ కు సూచించాయని రాజ్ నాథ్ తెలిపారు. అయితే, ఈ సూచనలను పాక్ పాలకులు ఏనాడూ పట్టించుకోలేదని, ప్రజా సంక్షేమాన్ని కూడా ఫణంగా పెట్టి ఉగ్రవాదులకు అండగా నిలిచారని ఆరోపించారు. సీమాంతర ఉగ్రవాదాన్ని ఇప్పటికీ పెంచిపోషిస్తోందని పాక్ పై మండిపడ్డారు. అయితే, మోదీ నేతృత్వంలో భారత్ సరికొత్త దేశంగా అవతరించిందని, మన భూభాగంపై సరిహద్దుల అవతలి నుంచి ఎవరైనా దాడులు చేస్తే బార్డర్ దాటి వెళ్లి దీటుగా జవాబిచ్చి వచ్చే సత్తా భారత్ కు ఉందని చెప్పారు. పాక్ పాలకులు ఈ విషయం గుర్తుపెట్టుకోవాలని హితవు పలికారు.

## 303 సర్వే నెంబర్ లో ఉన్న భూములను

# ఎంజాయ్ మెంట్ సర్వే చేయాలి

దొంగ పట్టాలు రద్దు చేయాలి



టేకులపల్లి **(గౌతమ్ న్యూస్):** మంగళవారం 303 సర్వే నెంబర్ లో ఉన్న భూములను ఎంజాయ్ మెంట్ సర్వే చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం నాడు సంపత్ నగర్, మిట్టపల్లి గ్రామాల శాఖ మహాసభలు జోగ లక్ష్మయ్య అధ్యక్షతన జరిగింది, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 303 సర్వే నెంబర్ భూముల్లో అనేక సంవత్సరాలుగా సాగు చేస్తున్న స్థానిక గిరిజనులకు పట్టాలు ఇవ్వకుండా , భూమి లేకుండానే కొందరికి దొంగ పట్టాలు ఇచ్చారని ఆయన విమర్శించారు, భూమి లేకుండానే ఇచ్చిన దొంగ పట్టాలను వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు, వాస్తవంగా 303 సర్వే నెంబర్ లో ఉన్న భూమి కంటే ఎక్కువ భూమికి పట్టాలు ఇవ్వడంతో ధరణి లో వాస్తవ రైతులకు పట్టాలు రాలేదని చెప్పారు,ఈ సమస్య పరిష్కారం కోసం ఎంజాయ్ మెంట్ సర్వే చేయాలని డిమాండ్ చేశారు, తప్పుడు అగ్రిమెంట్ పత్రాలు సృష్టించి ,చట్ట విరుద్ధం గా పట్టాలు పొందిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు, అక్కడే పుట్టి, పెరిగిన ఆదివాసుల భూములకు హక్కు పత్రాలు ఇవ్వరు, కానీ విదేశాల లో ఉండే స్థానికేతరులకు, అసలు భూమిలేని వారికి మాత్రం పట్టాలు ఇచ్చారని ఆయన విమర్శించారు,ఈ భూములన్నీ సమగ్ర సర్వే రిటైర్డ్ ఐఏఎస్ అధికారి పర్యవేక్షణలో జరపాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఈసం నరసింహారావు, మండల కమిటీ సభ్యులు పాయం వెంకన్న,జోగ రాంబాబు,పాయం అబ్బయ్య, నాగేశ్వరరావు, సీతమ్మ, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## జంగారెడ్డిగూడెం శివారు బుట్టాయిగూడెం రోడ్డులో ఆదివారం రాత్రి క్షుద్ర పూజలు జరిగాయంటూ ప్రజలు భయాందోళనకు గురయ్యారు





పోలవరం **(గౌతమ్ న్యూస్):** ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం శివారు బుట్టాయిగూడెం రోడ్డులో ఆదివారం రాత్రి క్షుద్ర పూజలు జరిగాయంటూ ఫోటోలు, వీడియోలు వైరల్ అయ్యాయి.దీంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు.సమాచారం అందుకున్న సీఐ కృష్ణబాబు, ఎఎస్సై జాబీర్ ఘటనాస్థలానికి వెళ్లి పరిశీలించారు.అక్కడ క్షుద్ర పూజలెం జరగలేదని,కొత్త వాహనానికి గుమ్మడి కాయతో దిస్టి తీశారని క్లారిటీ ఇచ్చారు.

## పిడిఎస్యు 50 వసంతాల సభను విజయవంతం చేయండి

పిడిఎస్యు తొర్రూరు డివిజన్ కార్యదర్శి గొడిశాల మనోజ్



మరిపెడ **(గౌతమ్ న్యూస్):** మరిపెడ ప్రభుత్వ జూనియర్ కళాశాల పిడిఎస్యు అధ్యక్షులు రాజేష్ ఆధ్వర్యంలో పిడిఎస్యు 50 వసంతాల పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మనోజ్ మాట్లాడుతూ అక్టోబర్ 24వ తేదీన ఉస్మానియా యూనివర్సిటీలోని ఠాగూర్ ఆడిటోరియం లో జరిగే పిడిఎస్యు 50 వసంతాల సభను విజయవంతం చేయాలన్నారు మేధావులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జార్జిరెడ్డి ఆశయ సాధనకై కృషి చేయాలని పిలుపునిచ్చారు.విద్యారంగ సమస్యను పరిష్కరించడంలో పిడిఎస్యు ఎల్లప్పుడూ ముందు వరుసన ఉంటుందని అదేవిధంగా నేటి విద్యా రంగంలో వచ్చిన అనేక మార్పులకు పిడిఎస్యు అలుపెరుగని పోరాటమే కారణమన్నారు,పాలకులు ఎవరైనా ప్రభుత్వాలకు తలవంచకుండ విద్యార్థుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పోరాటం చేస్తున్న ఏకైక విద్యార్థి సంఘం పిడిఎస్యు అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు శ్రావ్య,రమ్య,స్రవంతి,రవళి,సౌమ్య, నిర్మల,ప్రణవి, నవీన్,అరుణ్, వెంకట్, అరవింద్,శశి, వినీల్ తదితరులు పాల్గొన్నారు.



## సీతారాం తండా వాసులకు చేయూత...

సెయింట్ అగస్టీన్స్ పాఠశాల యాజమాన్యం..



మరిపెడ **(గౌతమ్ న్యూస్):** గత నెలలో కురసిన అకాల వర్షాలకు సంభవించిన వరదల కారణంగా నష్టపోయిన మరిపెడ మండలం సీతారాం తండా వాసులకు మంగళవారం మరిపెడ సెయింట్ అగస్టీన్స్ పాఠశాల యాజమాన్యం చేయూతనందించింది. ఆకేరు వాగు శివారులో ఉన్న సీతారామ తండాను వరద నీరు చుట్టేసింది.దీంతో తండావాసులు ఇంటి పరిసరాలను వదిలి గుట్టల పైకి తరలి వెళ్లారు. వరద నీరు ఇంట్లోకి ప్రవేశించి ఇంటిలో ఉన్న సరుకులు తడిసి ముద్దయ్యాయి. విషయం తెలుసుకున్న సెయింట్ అగస్టీన్ పాఠశాల యాజమాన్యం ప్రిన్సిపల్ సిస్టర్ దీన కరస్పాండెంట్ సిస్టర్ షీనాటోమ్ వైస్ ప్రిన్సిపల్ సిస్టర్ ఫ్రాన్సీ లు స్పందించారు. పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయుల నుంచి విరాళాలు సేకరించారు.సేకరించిన విరాళాలతో పలు రకాల నిత్యవసర సరుకులను కొనుగోలు చేశారు. సీతారాం తండాలో వరద తాకిడికి గురైన కుటుంబాలకు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు.సంచులలో నిత్యవసర సరుకులను పోగుచేసి బాధిత కుటుంబాలకు అందించారు. ఈ సందర్భంగా తండావాసులు పాఠశాల యాజమాన్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిస్టర్లు జ్యోతిస్ ట్రీస్సీ ఆగ్నస్ ఉపాధ్యాయుడు వి.శేఖర్ ఉపాధ్యాయినులు విజయ అశోక కుమారి పాఠశాల విద్యార్థి నాయకులు ఎల్ చరణ్ శ్రీజ ఇందు పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఒక్కొక్క చోట ఒక కల్లు ధర!!

## ప్రారంభమైన నూతన కల్లు దుకాణాలు!! ఉచిత బస్సు ప్రయాణం కల్లు వ్యాపారంపై ప్రభావం!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో **(గౌతమ్ న్యూస్):** రాష్ట్రంలో అక్టోబర్ 1 మంగళవారం నుంచి నూతన ఎక్సైజ్ కల్లు పాలసీ ప్రారంభమైంది, ప్రతి సంవత్సరం అక్టోబర్ 1న ప్రారంభమయ్యే నూతన కల్లు దుకాణాలు తెలంగాణ రాష్ట్రంలో హంగు ఆర్భాటాలతో మామిడి తోరణాలతో కొత్త కల్లు దుకాణాలు గౌడ కులస్తులు, టిఎఫ్ టి లైసెన్స్ దారులు టిసిఎస్ కల్లు సొసైటీ కాంట్రాక్టర్లు తమ తమ కల్లు దుకాణాలను ఆదిపత్యం చెలాయించి అధికార పార్టీ అండదండలతో తోటి గౌడ కులస్తులకు అన్యాయం చేస్తూ కల్లు దుకాణాలను ఎప్పటిలాగానే ప్రారంభించారు, ముఖ్యంగా కల్లు దుకాణాలలో ఒక్కొక్క చోట ఒక ఒక్కొక్క విధంగా కల్లు సీసా ధరను నిర్ణయించి విక్రయాలు చేయడంతో ఇటీవల రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించిన నేపథ్యంలో మహిళలు తమ తమ సమీప గ్రామాలలో తక్కువ ధరకు అమ్ముతున్న ప్రదేశాలకు వెళ్లి కల్లు కొనుగోలు చేస్తున్నారని, అందుకే ఐక్యతతో కల్లు సీసా ధరను నిర్ణయించి అందరూ ఒక విధంగా విక్రయించాలని కొంతమంది కల్లు విక్రయిదారులు కోరుతున్నప్పటికీ,



గౌడ కుల సంఘాలలో కల్లు విక్రయ దారులలో ఐక్యత లేకపోవడం వల్ల కల్లు ధరల లో తేడాలు కనిపిస్తున్నాయని పలువురంటున్నారు, రాష్ట్రంలో ఎక్సైజ్ శాఖ ఉన్నట్లా లేనట్లా అనే ప్రశ్న ప్రజల్లో బలంగా వినిపిస్తుంది ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ నాయకులు కల్లు సొసైటీలను గుండు గుత్తగా స్వాధీనం చేసుకొని తమతమ వ్యాపారాలను కొనసాగిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి, ప్రభుత్వ నిబంధన ప్రకారం గీతా కార్మికులకు తాటి చెట్టు ఈత చెట్టు ఎక్కి గీత గీసే గీత కార్మికుడు అసలైన గీత కార్మికుడు కానీ గత కొన్ని సంవత్సరాల క్రితం టిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో ఆడిందే ఆట పాటించే పాటగా ఎక్సైజ్ శాఖను నిర్వీర్యం చేసి కల్లు దుకాణాలు, దక్కించుకొని అసలైన నిరుపేద గీత కార్మికులకు గౌడ కులస్తులకు మొండిచేయి చూపిస్తున్నారని విమర్శిస్తున్నారు, పట్టణ ప్రాంతాలతో సైతం గ్రామీణ ప్రాంతాలలో ఈ కల్లు దుకాణాలు కోకొల్లలు గా నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నాయని విమర్శలు వస్తున్నాయి ఈ రాష్ట్రంలో 160 పైగా గౌడ కుల సంఘాలు వివిధ రూపాలలో వివిధ పేర్లతో రిజిస్ట్రేషన్లు చేసుకొని తమ తమ స్వార్థ ప్రయోజనాల కోసం రాజకీయ లబ్ధి కోసం కేవలం గౌడ కుల సంఘాల పేరుతోనా కాలయాపన చేస్తూ తమ పబ్బం గడుపుకుంటున్నారని విమర్శలు వస్తున్నాయి, గౌడ కుల సంఘాలు ఉన్నప్పటికీ గీతా కార్మికుల సమస్యలను పట్టించుకోవడంలేదని ఎక్కడ చూసినా గౌడ కులస్తులు అవమానాలకు గురవుతున్న పట్టించుకునే నాధుడు దిక్కులేడు, ఇతర కులాలలో కుల సంఘాల నాయకులు తమ కులానికి ఏమి నష్టం జరిగినా వెంటనే స్పందించి వాళ్ళ కష్టాలు నష్టాలు సమస్యలను పరిష్కరించడంలో ముందంజలో ఉన్నారు కానీ గౌడ కులంలో కుల సంఘాల నాయకులు స్వార్థప్రయోజనాలకు పరిమితం అవుతున్నారని విమర్శలుస్తున్నాయి, పలుకుబడి రాజకీయ అండదండలు, ఆర్థిక స్తోమత లేకపోవడం మూలంగా అట్టడుగున ఉన్న పేద గౌడ కులస్తులు వెనుకబడి పోతున్నారని వాళ్లను అన్ని రంగాలలో



ఆదుకోవాల్సిన బాధ్యత కులసంఘాలపై ఉన్నప్పటికీ పట్టించుకునే నాధుడే దిక్కులేడు, విద్య పరంగా సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా ఎంతో మంది తిండి లేక ఆకలి చావులకు గురవుతున్నప్పటికీ న్యాయంగా రావలసిన సొసైటీ సభ్యులకు ఇవ్వవలసిన డబ్బులు ఇవ్వకుండా ధనవంతులకు ఉద్యోగస్తులకు పెద్ద పెద్ద భవంతులు పలుకుబడి వలన గౌడ కులస్తులకు మాత్రమే కల్లు సొసైటీలలో మెంబర్ షిప్ డబ్బులు పొందుతున్నారని విమర్శలు కూడా ఉన్నాయి, ఎన్నికల ముందు గీతా కార్మిక సమస్యలు పరిష్కరిస్తామని ఈత వనాల కోసం ఐదు ఎకరాల భూమి కేటాయిస్తామని గత ప్రభుత్వం చెప్పినప్పటికీ ఇప్పటికీ అమలు కాలేదు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కాటమయ్య కిట్ల పంపిణీ పేరుతో ఈత వనాల కోసం స్థలాలను గుర్తిస్తామని ప్రతి గీతా కార్మికుని ఆదుకుంటామని గొప్ప గొప్ప ప్రసంగాలు హామీలు ఇవ్వడం తప్ప ఎక్కడ కూడా రాష్ట్రంలో గీతా కార్మికుల సమస్యలు పట్టించుకోని ప్రభుత్వాలు కేవలం కాంట్రాక్టర్లు ఎన్నికల అప్పుడు చెక్కభజన చేసే నాయకుల మాటలు వింటూ ప్రభుత్వాలు కాలయాపన చేస్తున్నాయానికి విమర్శలు వస్తున్నాయి, అంతేకాక రాష్ట్రంలో టీఎఫ్ టి లైసెన్సులు కల్లు సొసైటీలు పాల్పడుతున్న దోపిడిపైన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు ఇటీవల తెలంగాణ పిసిసి అధ్యక్షులుగా ఎన్నికైన బొమ్మన మహేష్ కుమార్ గౌడ్ కు గౌడ కులస్తులు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి గ్రామాలనుంచి తరలిపోయి ఫిర్యాదు చేయడానికి సిద్ధమైనట్లు తెలుస్తుంది, ఈ విషయం పైన ప్రభుత్వం పట్టించుకోకపోతే రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీల మద్దతు కూడా గట్టుకొని తమ హక్కుల కోసం పోరాటం చేస్తామని పలువురు నష్టపోయిన గౌడ సోదరులు కులస్తులు గీతా కార్మికులు హెచ్చరిస్తున్నారు,



# మొక్కల రాజశేఖర్ కి ప్రధాని మోదీ ప్రశంసల పట్ల

## ఘనంగా సన్మానించిన ప్రకృతి పరిరక్షణ ప్రేమికులు.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి **(గౌతమ్ న్యూస్):** కొత్తగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని సింగరేణి కార్మిక ప్రాంతం రామవరం పట్టణానికి చెందిన కొట్టూరి సూర్వి రాజశేఖర్, తన ఇంటి పేరును మొక్కల రాజశేఖర్ గాకీర్తించబడుతున్నాడు అంటే ఆ కీర్తి వెనక ఎంత శ్రమ ఉన్నదో అర్థమవుతుంది, ఇంటి యజమాని ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ ఎప్పుడు ఇంటికొస్తాడా అంటూ ఎదురుచూసే భార్యలున్న ఈ రోజుల్లో ఒకవేళ భర్త ఇంటికి రావటం ఆలస్యం అయితే ఎందుకు ఆలస్యమైందని ప్రశ్నించే భార్యలు ఉంటారు, కానీ రాజశేఖర్ సతీమణి కల్పన రాజశేఖర్. తన భర్త ఆశయ సాధనలో అండగా నిలుస్తూ, ఈ సమాజ శ్రేయస్సుకోసం తన భర్త పడుతున్న తపనకు తాను భాగస్వామిగా వెనక ఉండి నడిపిస్తూ సమాజ హితం కోసం తోడ్పాటునందిస్తూ భార్యగా శ్రీమతి “కల్పన” రాజశేకర్ నూటికి నూరు శాతం సఫలీకృతమైనట్లుగా వారిని అభినందించకుండా ఉండలేమని పలువురు వక్తలు అభినందనలు వెలువ కురిపించారు ఎంతో శ్రమ పట్టుదలతో కొనసాగిన ఈ ఆశయం,ఈ సమాజం తనకి ఎలాంటి గుర్తింపునిచ్చిందో “”మన్ కి బాత్”” కార్యక్రమంలో ప్రధానమంత్రి తన నోటి నుండి తెలంగాణ ముద్దుబిడ్డ కె ఎన్ రాజశేఖర్ పేరును ప్రస్తావించడం అభినందనీయం మొక్కల సంరక్షకులు, పకృతి పర్యావరణ ప్రేమికులు. (రాయి) మొక్కల వెంకటయ్య. తెలంగాణ జన సమితి రాష్ట్ర కార్యదర్శి మల్లెల రామనాథం. సింగరేణి కాలరీస్ హెడ్ ఆఫీస్ రిటైర్డ్ సూపరిడెంట్ ఆకునూరి కనకరాజు,రాజశేఖర్ ను ఉద్దేశిస్తూ అభివర్ణించారు. మన్ కీ బాత్ కార్యక్రమంలో ఏ వ్యక్తిని ప్రధానమంత్రి ఈనాటి వరకు గుర్తించుకొని ప్రశంసించిన దాకాలాలు లేవని ఆ విలువ గొప్పతనం గౌరవం రాజశేఖర్ కు మాత్రమే దక్కిందని ఆ వ్యక్తి రామవరం సింగరేణి ముద్దుబిడ్డ కావడం మనందరికీ గర్వకారణమని వారికి భారత ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ఇవ్వాలని వారు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఉద్యమ నేత సింగరేణి రిటైర్డ్ సూపరిడెంట్ ఆకునూరి కనకరాజు ఆధ్వర్యంలో, నాటి తెలంగాణ ఉద్యమ నేత, ఐఎన్టియుసి నాయకులు ఎస్.కె గౌస్ సారధ్యంలో తెలంగాణ ఉద్యమ నేత, ప్రముఖ న్యాయవాది తోగరు రాజశేఖర్ అధ్యక్షతన జరిగిన ఈ సభ కార్యక్రమంలో ప్రముఖ విద్యావేత్త ప్రకృతి ఆశ్రమ నిర్వాహకులు బత్తుల కృష్ణయ్య ప్రకృతి ఆశ్రమం రథసారథి ప్రముఖ ఆయుర్వేద నిపుణులు సుగుణ రావు ,ఆయుర్వేద డాక్టర్ రామంచి శ్రీనివాస్, ప్రముఖ అభ్యుదయ కవి తూముల శ్రీనివాస్, గాంధీ పదం నిర్వాహకులు చింతల గౌర్షం,ఓడ్డారి హరిబాబు ప్రముఖ అధ్యాపకులు సమాజం హితులు వి. వెంకటేశ్వరరావు, ఆకునూరి కనకరాజు కుటుంబ సభ్యులు అనంత వెంకటరమణ, రామవరం పరిరక్షణ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ ముస్తఫా, బాబురావు , తదితరులు మొక్కల రాజశేఖర్ దంపతులను ఘనంగా సత్కరించారు.

# విద్యార్థినీలు మహిళలతోనే భారతదేశ అభివృద్ధి



## సింగరేణి కొత్తగూడెం ఈ అండ్ ఎం అడిషనల్ జిఎం రాజీవ్ కుమార్ విద్యార్థినీలకు పిలుపు.

భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి **(గౌతమ్ న్యూస్):** కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ఏ పవర్ హౌస్ బస్తీలో గల షెడ్యూల్ క్యాష్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ కాలేజీ గర్ల్స్ హాస్టల్ లో తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం జరిగిన విద్యార్థులు ఉన్నత భవిష్యత్తు అనే అంశంపై విద్యార్థుల సమావేశంలో ముఖ్యఅతిథిగా సింగరేణి కొత్తగూడెం అడిషనల్ జనరల్ మేనేజర్ ఈ అండ్ ఎం రాజీవ్ కుమార్ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మా చిన్నతనంలో అనేక సమస్యలతో మేము కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించామని హాస్టల్లో పురుగుల అన్నం తిని కష్టాలను దిగమింగి ఒక ఉన్నత లక్ష్యంతో చదువుకొని సింగరేణిలో అంచలంచలుగా అడిషనల్ జనరల్ మేనేజర్ స్థాయికి ఎదగడం జరిగిందని మా అప్పటి సమస్యలతో మాకు అప్పుడు ఉన్న సౌకర్యాలతో పోల్చి చూసుకుంటే మీకు ఇప్పుడు అనేక సౌకర్యాలతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక విధాలుగా సంక్షేమ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తూ మీరు ఉన్నత చదువులు చదువుకోవడానికి అనేక సౌకర్యాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని ఆ అవకాశాలని ఉపయోగించుకొని మహిళలు విద్యార్థినిలు ప్రత్యేకంగా నేటి పరిస్థితులకు అనుగుణంగా మంచి కోర్సులను ఎంచుకొని కష్టపడి చదువుకోవాలని నూతన ప్రపంచీకరణ పారిశ్రామికరణ వేగంగా అభివృద్ధి చెందుతున్న సమయంలో మంచి కోర్సులు ఎంచుకొని కష్టపడి చదివి మీరు అన్ని రంగాలలో విద్యార్థినీలు అభివృద్ధి చెందాలని మహిళలు అభివృద్ధి చెందితేనే భారత దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని మీ తల్లిదండ్రులు మీపై ఎంతో నమ్మకంతో మేము పడ్డ కష్టాలు మా పిల్లలు పడకూడదని వాళ్లు ఎన్నో కష్టాలు పడి మిమ్మల్ని ఇంత దూరం పంపించి ప్రయోజకులు కావాలని వారు ఆశిస్తున్నారని మీరు వారి ఆశయాలను ఆకాంక్షలను నెరవేర్చాలని మంచిగా చదువుకొని మీ తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని తద్వారా భారతదేశాన్ని అభివృద్ధి చేసేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పే బ్యాక్ టు సొసైటీ లక్ష్యంతో మేమంతా మా రంగాలలో రాణిస్తూ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం కృషి చేయాలని సమసమాజ నిర్మాణం కోసం కొంత సమయం కేటాయించి పేద ప్రజల పేద విద్యార్థుల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేయాలని రాజీవ్ కుమార్ విద్యార్థినీలకు పిలుపునిచ్చారు తదనంతరం సింగరేణి సంస్థలో అంచలంచలుగా ఎదుగుతూ ఎంతో నీతి నిజాయితీగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ డివైజీఎం స్థాయి నుంచి అడిషనల్ జనరల్ మేనేజర్ గా ప్రమోషన్ పొందిన రాజీవ్ కుమార్ గారిని తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం కోట శివశంకర్ ఆధ్వర్యంలో విద్యార్థులు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ సునీత శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది ఈ సమావేశంలో కొత్తగూడెం డివిజన్ అసిస్టెంట్ షెడ్యూల్ క్యాస్ట్ డెవలప్మెంట్ ఆఫీసర్ సునీత మేడం , తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట శివశంకర్ విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా బతుకమ్మ పండుగ ఉత్సవాలు



చేగుంట (గౌతమ్ న్యూస్): చేగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం పాఠశాల యొక్క ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థిని, విద్యార్థులు అందరూ పాల్గొని ఎంతో ఉత్సాహంగా బతుకమ్మ పండుగ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు అందరూ మన భారతీయ తెలుగు సంస్కృతిని పాటిస్తూ రకరకాల పూలతో బతుకమ్మలను తయారు చేసి ఇలా ఉత్సాహంగా సంబరాలు జరుపుకోవడం ఆనందదాయకం మరియు ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులు మన తెలుగు సంస్కృతి పట్ల అవగాహన పొందుతారు అని ప్రిన్సిపాల్ నీరజ మరియు ఉపాధ్యాయ బృందం తెలియజేశారు.

## ఉత్సాహంగ బతుకమ్మ వేడుకలు



చేగుంట(గౌతమ్ న్యూస్): చేగుంట మండల పరిధిలోని తెలంగాణ మోడల్ స్కూల్ లో ఇటీవల బదిలీ పై వచ్చిన ప్రిన్సిపాల్ చంద్రకళ మరియు ఉపాధ్యాయ బృందం మంగళవారం పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులందరితో కలిసి రకరకాల పూలతో బతుకమ్మలను తయారు చేసి పండుగ వేడుకలు ఎంతో ఉత్సాహంతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయ బృందం మాట్లాడుతూ విద్యార్థులకు మంచి చదువు తో పాటు మన భారతీయ తెలుగు సంస్కృతి పట్ల కూడా అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలపడం జరిగింది.

## బతుకమ్మ ఆటా..పాట సెంటర్లలో సౌరకార్యాలు కప్పించండి

### మహిళలకు ఇబ్బందులు లేకుండా ఘాట్లు సిద్ధం చేయాలి.

### కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : బతుకమ్మ ఆటలు ఆడే బస్తీలు, గ్రామాలు, ప్రధాన సెంటర్లలో మున్సిపల్, గ్రామపంచాయతీ శాఖలు సకల సౌరకార్యాలు కల్పించాలని కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు సంబంధిత అధికారులకు మంగళవారం ఆదేశించారు. మున్సిపల్ వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, స్థానిక పెద్దల సహకారం తీసుకొని బతుకమ్మ ఆడే సెంటర్లను గుర్తించి ఆ ప్రాంతాల్లో పారిశుధ్యం, విద్యుత్, త్రాగునీరు వంట సౌకర్యాలు కల్పించాలని మహిళల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బతుకమ్మలు వేసే ఘాట్లను సిద్ధం చేయాలనీ, ఎలాంటి ప్రమాదాలు చేటుచేసుకోకుండా నిత్యం సిబ్బందిని పర్యవేక్షణకు ఉంచాలని సూచించారు. ఆకతాయిలపట్ల పోలిసు శాఖా కఠినంగా వ్యవహరించాలని, పండుగను ప్రజలు ప్రశాంతవాతావరణంలో నిర్వహించుకునే విధంగా ఏర్పాట్లు చేయాల్సిన భాధ్యతను అధికారులు విస్మరించవద్దన్నారు.

## బాలాజీ టెక్నో స్కూల్లో

### ఘనంగా జరిగిన మినీ బతుకమ్మ ఉత్సవాలు



నర్సంపేట (గౌతమ్ న్యూస్): తెలంగాణ అస్తిత్వాన్ని నిలబెట్టే గొప్ప పండుగ ఈ బతుకమ్మ పండుగని, ప్రకృతి దేవతకు భక్తి ప్రపత్తులతో నీరాజనం సమర్పించే ఒక అద్భుతమైన పండుగ ఈ బతుకమ్మ పండుగని



బాలాజీ విద్యా సంస్థల అధినేత డాక్టర్ అండ్రు రాజేంద్రప్రసాద్ రెడ్డి అన్నారు. లక్నేపల్లి శివారులోని బాలాజీ టెక్నో స్కూల్లో మంగళవారం ఉదయం ఏర్పాటుచేసిన మినీ బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొని గౌరీ మాతకు జ్యోతి ప్రజ్వలనం చేసి అనంతరం వారు మాట్లాడారు. ఈ సందర్భంగా బాలాజీ విద్యాసంస్థల కోశాధికారి వనజ మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఎంత అభివృద్ధి సాధించినప్పటికీ మన పూర్వీకుల నుండి పరంపరగా వస్తున్న ఈ ఆచార సంప్రదాయాన్ని పాటించాల్సిన అవసరం నూతన తరమైన మీ పై ఉన్నదని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థినులు బతుకమ్మలను పేర్చుకొని వచ్చారు. సంప్రదాయ దుస్తులను ధరించి పాటలు పాడుతూ బతుకమ్మల చుట్టూ లయబద్ధంగా కోలాటాలు ఆడుతూ ఆకట్టుకున్నారు. కన్నుల పండుగగా సాగిన ఈ ఆటల్లో మహిళ ఉపాధ్యాయులు కూడా పాల్గొనడం విశేషం. ఈ సందర్భంగా బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సిపల్ పెరుమాండ్ల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఎంతటి పేదరికంలో ఉన్న వారైనా పెళ్లిళ్లు చేసుకొని అత్తవారింటికి వెళ్లిన ఇంటి ఆడపడుచులను తమ ఇంటికి తీసుకువచ్చి కొత్త బట్టలు పెట్టి ఉమ్మడి కుటుంబంలో ఉండే ప్రేమానురాగాలు పంచే గొప్ప పండుగ అని అన్నారు. ఎంగిలిపూల బతుకమ్మ నుండి సద్దుల బతుకమ్మ వరకు జరిపే ఒక్కొక్క రోజుకు ఉండే ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు, పలువురు పేరెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ సిటు సాధించిన ఎర్ర ప్రజ్ఞ కు సన్మానం



మల్లపూర్(గౌతమ్ న్యూస్): మల్లాపూర్ మండల కేంద్రనికి చెందిన ఎర్ర నగరాజ్ గారి కూతురు ఎర్ర ప్రజ్ఞ సూర్యాపేట జిల్లా గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీట్ సాధించడం జరిగింది అలాగే గతంలో పదో తరగతి ఫలితాల్లో మండల టాపర్ గా నిలిచింది నా లక్ష్యం ఎంబిబిఎస్ చెప్పడంతో అన్న మాట ప్రకారం గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో సీట్ సాధించినందుకు సంతోషంగా భావిస్తూ ఈరోజు



ఎర్రపజ్ఞ గారి ఇంటికి వెళ్లి శాలువాతో చిరు సన్మానం చేయడం జరిగింది ఇలాంటి విజయాలు మరెన్నో సాధించాలని మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో జిల్లా బిజెపి కార్యదర్శి ఎర్ర లక్ష్మి మల్లపూర్ మండల అధ్యక్షులు గోపిడి శ్రీనివాస్ మల్లాపూర్ బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు ముష్కిరి రాజకుమార్ మండల ఉపాధ్యక్షులు లవంగ శివ బండి స్వామి తదితరులు పాల్గొన్నారు

## బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శిగా ముంజాల రాజేందర్ గౌడ్



నర్సంపేట (గౌతమ్ న్యూస్): హైద్రాబాద్ భాగ్ లింగంపల్లి కేంద్ర కార్యాలయంలో బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు దాసు సురేష్ మంగళవారం రోజున ముంజాల రాజేందర్ గౌడ్ బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శిగా నియమించడం జరిగింది, అ బాద్యత తో పాటుగా ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల ఇంచార్జ్ గా బాధ్యత ఇవ్వడం జరిగింది.. ఈ సమావేశం లో బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు లిదాసు సురేష్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం నుంచి ఉద్యమ కారుడిగా తెలంగాణ జేఏసీ లో పనిచేసిన యువకుడు ఉ ఉత్సాహవంతుడు "ముంజల రాజేందర్ గౌడ్ రాష్ట్ర కార్యదర్శిగా అవకాశం కల్పించి బీసీల అభ్యున్నతి మరియు బీసీల రాజ్యాధికారానికై నిరంతరం కృషి చేయాలని ఆయన అన్నారు.. ఈ సమావేశంలో రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ దాసు సురేష్ అన్నగారి నాయకత్వం లో బీసీల రాజ్యం కోసంపనిచేయడం మాలాంటి యువకులకు ఉత్సహవంతమైన విషయం అని అన్నారు.. నా బహుజన జాతులు ఆర్థికంగా, సామజికంగా, రాజకీయంగా వెనుక కు నెట్టేయా బడ్డారని... నా బహుజన జాతుల కోసం నిరంతరం పోరాటం చేస్తానని,.. చట్ట సభలాల్లో రాజకీయ రాజకీయ రిజర్వేషన్లు,.. మీ మెంతో...మాకు అంత వాటా.. అనే నేనందం తో ముందుకు పోతామణి,మా లాంటి బీసీ యువకులు రెడ్ల,వెలమల కింద పనిచేయడం మానేసి బీసీల రాజ్యం కోసం పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. దాసు సురేష్ అన్న నాయకత్వంలో బీసీ రాజ్యాధికార సమితి గ్రామ,మండల,డివిజన్ మరియు జిల్లాల వారీగా కమిటీలు వేస్తూ రానున్న రోజులలో ప్రతి నియోజకవర్గంలో బీసీల రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేసి వరంగల్ లో భారీ బహిరగసభ ఏర్పాటు చేసి బీసీల రాజ్యాధికారం సాధించడమే మా లక్ష్యం అన్నారు.నన్ను ప్రోత్సహించిన బీసీ ఉద్యమ నాయకుడు ఊరుగొండ శివ, మోకు దెబ్బ జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సా గౌడ్, మోకు దెబ్బ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆనంతుల రమేష్ గౌడ్, వరంగల్ మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు గోప గాని వెంకట్ గౌడ్, యాదవ సంఘం రాష్ట్ర నాయకులు వల్లే శ్రీనివాస్ యాదవ్,తెలంగాణ ఉద్యమ కారుడు,తెలంగాణ కొమురన్న,జ్యోతి రావు పూలె రాష్ట్ర అధ్యక్షులు కేడలా ప్రసాద్, ఎల్ ఇండియా ఓబీసీ జాక్ జాతీయ అధ్యక్షులు సాయిని నరేందర్, రజక రాష్ట్ర అధ్యక్షులు చాపర్తి కుమార్ గాడ్గే,గౌడ సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు జెరిపోతుల వెంకన్న. గౌడ జేఏసీ మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ సమ్మెట వెంకన్న, బీసీ నాయకులు మారబోయినా వీరన్న, మోకు దెబ్బమహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి బూడిగే భద్ర సేన గౌడ్, లింగాల వీరబాద్రం గౌడ్,మద్యల శ్రీనివాస్ గౌడ్, గాడిపెల్లి శేఖర్ గౌడ్ నర్సంపేట జేఏసీ కన్వీనర్ కెల్లపు విష్ణు మూర్తి %ాఖ% జేఏసీ కన్వీనర్ కోరే కుమారస్వామి, సామజిక మేధావి లొంకా అశోక్, కురుమ సంఘం జిల్లా నాయకులు కుండే ప్రభాకర్,ఖమ్మం బహుజన సభ రాష్ట్ర నాయకులు పడుకంటి రాంబాబు నన్ను ఎంతో ప్రోత్సహించి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## స్కూల్ గేమ్స్ లో జిల్లా స్థాయికి ఎంపికైన బాలాజీ టెక్నో స్కూల్ విద్యార్థులు



నర్సంపేట (గౌతమ్ న్యూస్): చదువుతోపాటు ఆటల్లో కూడా తమ ప్రతిభాపాటవాలను ప్రదర్శించడం ఎంతో ఆనందదాయకమని, ఆటలు నాయకత్వ లక్షణాలను, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ అండ్ర రాజేంద్రప్రసాద్ రెడ్డి అన్నారు. ఈనెల 28 నుండి 30 వరకు నర్సంపేటలోని మినీ స్టేడియంలో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారు నిర్వహించిన నర్సంపేట ఖానాపూర్ జోన్ మీట్ లో పాల్గొని కబడ్డీలో అండర్ 17 గర్ల్స్ కబడ్డీ విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థినులను ఈ సందర్భంగా అభినందించారు. అంతే కాకుండా ఎం. సంజన, ఎం. యువరాణి, జి. దీపిక, బి.రాజన్న, ఎం. శివశ్యాం లు కబడ్డీ లో జిల్లా స్థాయికి ఎంపిక కాగా, అండర్ 14 కబడ్డీలో ఎం. సాయి చరణ్ ఎంపికయ్యారు. వాలీబాల్ అండర్ 17



విభాగంలో బి. రాజేష్, అండర్ 14 విభాగంలో బి. తరుణ్ ఎంపిక కావడం పట్ల తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులకు ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమంలో పాల్గొన్న బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సిపల్ పెరుమాండ్ల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఆటల్లో తమ ప్రతిభను చాటుకున్నవారు ఎందరో ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడ్డారని ఉదహరించారు. ఈ కార్యక్రమంలో పీ.ఈ.టీ.లు బి. రవీందర్ రెడ్డి, రచ్చ భవానీ చంద్, వినోద్, సందీప్, పార్వతి, సుమలత, శ్రీకాంత్, గోపీ లతో పాటు ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్పొరేట్ ఆధ్వర్యం లో బతుకమ్మ ప్రధాన వేడుకలు

### - ఫ్యామిలీ డే నిర్వహణ పై సమీక్షా సమావేశం.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : బతుకమ్మ పండుగను పురస్కరించుకొని సింగరేణి కాలరీస్ కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో సింగరేణి ప్రధాన కార్యాలయము నందు కార్పొరేట్ పరిధి లోని వివిధ డిపార్ట్మెంట్ల నందు పని చేసే మహిళా ఉద్యోగులకు మరియు ప్రకాశం స్టేడియం నందు నందు సేవా సభ్యులకు బతుకమ్మ పండుగ నిర్వహించుటకు చేయవలసిన ఏర్పాట్ల గురించి ఈ రోజు సింగరేణి ప్రధాన కార్యాలయ జిఎం(పర్సనల్) వెల్ఫేర్ - ఆర్సి గారి ఛాంబర్ నందు మహిళా ఉద్యోగులతో మరియు సింగరేణి సేవా సెక్రటరీ, సేవా కో-ఆర్డినేటర్ల తో డిజిఎం(పర్సనల్) వెల్ఫేర్ జి.రాజేంద్ర ప్రసాద్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిజిఎం(పర్సనల్) వెల్ఫేర్ జి.రాజేంద్ర ప్రసాద్ తెలంగాణలో అతిపెద్ద పండుగ అయిన బతుకమ్మ పండుగను పురస్కరించుకొని సింగరేణి ప్రధాన కార్యాలయంలో మహిళా ఉద్యోగులకు, అదే విధంగా కార్పొరేట్ ఏరియా సింగరేణి సేవా సమితి ఆద్వర్యంలో సేవా సభ్యులకు కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియం నందు బతుకమ్మ ప్రధాన వేడుకలు మరియు ఫ్యామిలీ డే నిర్వహించడం జరుగుతుందని తెలియజేసారు. ఈ ప్రధాన వేడుకలలో పాల్గొన్న మహిళలు తెచ్చిన బతుకమ్మలలో ఉత్తమమైన వాటిని ఎంపిక చేసి మొదటి, ద్వితీయ మరియు తృతీయ బహుమతులు ప్రదానం చేయనున్నట్లు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డిజిఎం(పర్సనల్) వెల్ఫేర్ జి.రాజేంద్ర ప్రసాద్, కమ్యూనికేషన్ ఆఫీసర్ టి.శ్రీనివాస రావు, డివై.మేనేజర్(ఐటి) కిరణ్మయి, వెల్ఫేర్ పిఏ కే.వరప్రసాద్, మహిళా ఉద్యోగులు, సేవా సెక్రటరీ శ్రీమతి కే.సుజాత మరియు సింగరేణి సేవా కొ ఆర్డినేటర్ ఇజాజ్ షరీఫ్ మరియు సేవాకొ-ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

## అందజేసిన ఆపద్బాంధవుడు !

### తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా!!



నర్సాపూర్(గౌతమ్ న్యూస్): శివంపేట్ మండల కేంద్రంలోనిశభాష్ పల్లి గ్రామానికి చెందిన జోడు సాయినాథ్అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకుడు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా ఆ కుటుంబాన్ని పరామర్శించి తన సొంత నిధులతో 10000 పది వేయిల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు అనంతరం. ఇదేగ్రామానికి చెందిన పడిగే బాబు



అనుమానాస్పదంగా చెరువులో పడి మృతి చేందిన విషయం తెలుసుకున్నా ప్రముఖ సంఘ సేవకుడు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ పబ్బ మహేష్ గుప్తాఆ కుటుంబాన్ని పరామర్శించి వారి సొంత నిధుల నుండి 10000 పది వేయిల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం ఇదే గ్రామానికి చెందిన జోడు వెంకటేష్ అనారోగ్యం తో బాధపడుతునా విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకుడు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా ఆ కుటుంబాన్ని పరామర్శించి వారి సొంత నిధుల నుండి 5000 ఐదు వేయిల రూపాయల అర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ పార్వతీసత్యం టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు చందనబోయిన భిక్షపతి, ఆకుల విజయ్, మారకంటి మధు ,ఆకుల శ్రీనివాస్ ,చందానబోయిన బాలేష్, దాసరి మహేష్ ,పాండగారి వెంకటేష్ ,మనోహర్ ,అరవింద్ , షేక్ ఇస్మాయిల్, షేక్ ఉస్మాన్, మరియు పబ్బ మహేష్ గుప్త యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యాధికారి ఆధ్వర్యంలో ఆశా డే కార్యక్రమం



టేకులపల్లి (గౌతమ్ న్యూస్): మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సులానగర్ లో స్థానిక వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలకు మరియు వైద్య సిబ్బందికి కీటక జనిత వ్యాధులు అంటూ వ్యాధులు క్షయ కుష్టు వ్యాధులపై శిక్షణ ఇవ్వడం జరిగింది, ప్రజలకు సోకే వ్యాధులలో



కీటకాల ద్వారా ఒకరి నుంచి ఒకరికి వచ్చే వ్యాధుల శాతమే అధికంగా ఉంటుంది అని కాబట్టి కీటకాల ద్వారా వచ్చే వ్యాధులైన మలేరియా డెంగ్యూ గున్యా బోదకాలు మెదడువాపు టైఫాయిడ్ కలరా కామెర్లు ఆంత్రాక్స్ క్షయ వ్యాధి తదితర వ్యాధుల సోకే విధానం పై క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని, ఈ సందర్భంగా వైద్య సిబ్బందిని కోరారు ముఖ్యంగా పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ నీటి నిల్వలు లేకుండా దోమలు పుట్టకుండా దోమలు కుట్టకుండా ఉండడానికి అవలంబించాల్సిన పద్ధతులను ప్రజలకు వివరించాలని అలాగే బహిరంగ ప్రదేశాలలో ఎటువంటి రక్షణ మరియు పరిశుభ్రత లేని హోటల్స్ మరియు వీధులలో అన్ని ఆహార పదార్థాలను నీటిని ఎట్టి పరిస్థితుల్లో తీసుకోరాదని పండ్లు కూరగాయలు 15 నిమిషాలు ఉప్పు నీటిలో నానబెట్టిన తర్వాత పరిశుభ్రంగా కడుక్కున్న తర్వాతనే ఉపయోగించుకునే విధంగా ప్రోత్సహించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి, డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ గన్యా, పబ్లిక్ హెల్త్ నర్స్ చంద్రకళ, ఆరోగ్య విస్తరణ, అధికారి దేవా, హెల్త్ సూపర్వైజర్లు పోరండ్ల శ్రీనివాస్, నాగు బండి వెంకటేశ్వర్లు, గుజ్జ విజయ, కౌసల్య సింగ్ , ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో బతుకమ్మ సంబరాలు



టేకులపల్లి (గౌతమ్ న్యూస్): బతుకమ్మ పండుగను పురస్కరించుకొని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలు బతుకమ్మకు పూజలు చేసి ఆటపాటలతో సందడి చేశారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ శాంతులతో ఉండేటట్లు దీవించాలని ఈ సందర్భంగా బతుకమ్మ తల్లిని వేడుకున్నారు ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి, పబ్లిక్ హెల్త్ నర్స్ ఆఫీసర్ చంద్రకళ, ఆరోగ్య విస్తరణాధికారి దేవా, సూపర్వైజర్లు గుజ్జ విజయ, కౌసల్య, సింగ్, పోరండ్ల శ్రీనివాస్, ఎల్లమ్మ , వీరభద్రమ్మ, నాగలక్ష్మి, సులోచన, సుజాత, స్వప్న, అరుణ, కుమారి, స్రవంతి, మానస, ఆశా కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ చేతుల మీదగా బెస్ట్ అవార్డు అందుకున్న కార్యదర్శి



టేకులపల్లి (గౌతమ్ న్యూస్): టేకులపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఎకో బ్రిక్స్ తయారీ విభాగంలో టేకులపల్లి పంచాయతీ కార్యదర్శి యు . దీప్తి కు మంగళవారం జిల్లా స్థాయి ఎకో బ్రిక్స్ తయారీ విజేత గ్రహిత సర్టిఫికెట్ భద్రాద్రి జిల్లా కలెక్టర్ చేతుల మీదగ తీసుకున్నారు, ఈ అవార్డు అందుకున్న పంచాయతీ కార్యదర్శి దీప్తికి గ్ టేకులపల్లి మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

## మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఏకశిలా ఏంజిల్స్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు...






మహబూబాబాద్ (గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో దసరా ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఏకశిలా ఏంజిల్స్ పాఠశాలలో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు బతుకమ్మలతో పాఠశాలకు చేరుకొని ఆటపాటలతో సందడి చేశారు. మన సంస్కృతీ సంప్రదాయాలను గుర్తుచేసుకుంటూ బతుకమ్మ పాటలతో హోరెత్తించారు. రంగు రంగుల పూలను తెచ్చి బతుకమ్మలను తయారుచేశారు. సంప్రదాయ దుస్తులు ధరించి, రంగురంగుల బతుకమ్మలను కళాత్మకంగా పేర్చి విద్యార్థినులు, మహిళా ఉపాధ్యాయులు ఆడిపాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ముందుగా విద్యార్థులందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. తదుపరి బతుకమ్మ గొప్పతనాన్ని వివరించారు. బతుకమ్మలను కళాత్మకంగా పేర్చిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కే .రమేష్ రెడ్డి ఇన్చార్జిలు మయూరి , ఐస్లీన్ మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## ముత్యాలంపాడు పాఠశాల లో బతుకమ్మ సంబరాలు



టేకులపల్లి (గౌతమ్ న్యూస్): టేకులపల్లి మండలంలో జడ్పీహెచ్ఎస్ ముత్యాలంపాడు పాఠశాలలో మంగళవారం ముందస్తు బతుకమ్మ సంబురాలు నిర్వహించారు.రేపటి నుంచి దసరా సెలవులు ప్రకటించినందున విద్యార్థినులు ఆకర్షణీయమైన రీతిలో, సాంప్రదాయ బద్ధంగా రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి...పాఠశాలలో ప్రదర్శించి బతుకమ్మ పాటలు పాడారు.బతుకమ్మ ఆటలు ఆడారు.మన తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణలో చిన్నారులు భాగస్వాములై పోటాపోటీగా బతుకమ్మలను తయారు చేయడం ప్రత్యేకంగా చెప్పవచ్చు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ధారావత్ రాంచందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టీచర్లు తావుర్య, స్వరూప రాణి, వెంకటారెడ్డి, ప్రశాంతి, కృష్ణ, శైలజ, పాపారావు, హైమావతి, వీరన్న, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## చుక్కల ఉదయ్ చందర్ గారి కుటుంబ సభ్యులను పరామర్శించిన



### పూలమాలలతో నివాళులు అర్పించి

మహబూబాబాద్ (గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లాకు చెందిన ప్రముఖులు సీనియర్ న్యాయవాది టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి చుక్కల ఉదయ్ చందర్ గారు గుండెపోటుతో మరణించిన విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి పూలమాలలతో నివాళులు అర్పించి చుక్కల ఉదయ్ చందర్ గారి కుటుంబ సభ్యులను పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి, కాకతీయ విశ్వ విద్యాలయం పాలక మండలి సభ్యులు మూడు బాలు చౌహాన్, కేసముద్రం మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవ రెడ్డి, మహబూబాబాద్ అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఘణపురపు అంజయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం వివరాలు పక్కాగా సేకరించాలి

### వీడియో కాన్ఫరెన్స్లో రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి. హాజరైన కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం కలెక్టరేట్ : ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం వివరాలు పక్కాగా సేకరించాలని ఆయా జిల్లా కలెక్టర్లను రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు, ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు, రెండు పడక గదులు, కొనుగోలు కేంద్రాల ఏర్పాటు అంశాలపై ఆయా జిల్లాల కలెక్టర్లతో మంత్రి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంగళవారం నిర్వహించగా, జిల్లా నుంచి అదనపు కలెక్టర్లు రెవెన్యూ వేణుగోపాల్, స్థానిక సంస్థలు విద్యాచందన,లతో కలిసి కలెక్టర్ జితేష్ వి. పాటిల్ హాజరయ్యారు.



ఈ నెల 3వ తేదీ నుంచి ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం పైలట్ ప్రాజెక్టు కింద రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలోని ఒక మున్సిపల్, గ్రామంలో కుటుంబాల వివరాలు ఇంటింటికీ తిరిగి సేకరించాలని, దీనికి నోడల్ ఆఫీసర్ ను నియమించాలని సూచించారు. సర్వే సందర్భంగా ఆయా కుటుంబాల్లో పుట్టిన, మరణించిన వారి వివరాలు తీసుకొని ఎంట్రీ చేయాలని ఆదేశించారు. ఈ నెల 8 వ తేదీ వరకు ఇది పూర్తి చేయాలని, 9 వ తేదీ స్క్రూటినీ ఉంటుందని, 10 వ తేదీన రిపోర్ట్ సబ్మిషన్ ఉంటుందని తెలిపారు. ఈ పైలట్ ప్రాజెక్టు ఆధారంగా రాష్ట్ర వ్యాప్తంగా మిగితా సర్వే పనులపై ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. అనంతరం ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు ఏ ఏ జిల్లాలో ఎన్ని ఉన్నాయి? ఎన్ని పూర్తి చేశారో అడిగి తెలుసుకున్నారు. ఆయా దరఖాస్తులు నిబంధనల ప్రకారం పరిష్కరించాలని ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ని రెండు పడక గదులు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయో వివరాలు తెలుసుకున్నారు. ఇంకా ఏమైనా పనులు చేయాల్సి ఉంటే వెంటనే పూర్తి చేసి, త్వరలో పంపిణీ చేసేందుకు సిద్ధం చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. సన్న వడ్లకు రాష్ట్ర ప్రభుత్వం క్వింటాలుకు రూ. 500 అదనంగా అందజేయనుందని తెలిపారు. సన్న, దొడ్డు వడ్ల సేకరణకు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. సన్న వడ్ల లో దొడ్డు వడ్లు కలవకుండా చూసుకోవాలని, వ్యవసాయ అధికారి పరిశీలించిన తర్వాత వాటిని పంపాలని పేర్కొన్నారు. రైతులకు ఏ ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని మంత్రి, సీఎస్ ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం కుటుంబ వివరాలను పక్కాగా సేకరించాలని అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి 100% కుటుంబ సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఎల్ఆర్ఎస్ పెండింగ్లో ఉన్న దరఖాస్తులను పరిష్కరించాలని, దానికి తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు జారీ ప్రక్రియ పారదర్శకంగా జరగాలని, అర్హులైన పేదలకు మాత్రమే లబ్ధి చేకూరిలా జాబితా రూపొందించాలని అధికారులు ఆదేశించారు. జిల్లాలో సన్న మరియు దొడ్డు ధాన్యం వేరువేరుగా కొనుగోలు చేయడానికి వీలుగా కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు తగిన చర్యలు చేపట్టాలనిఅధికారులను ఆదేశించారు. డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరులో అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులను కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశం లో పౌరసరఫరాల శాఖ అధికారి రుక్మిణి, పౌరసరఫరాల సంస్థ మేనేజర్ త్రినాథ్ బాబు, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, కొత్తగూడెం, పాల్వంచ, ఇల్లందు, మణుగూరు మున్సిపల్ కమిషనర్లు మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిలో గుర్తింపు ఇవ్వాలి!!

### కష్టపడ్డ కార్యకర్తలుఎదగలేక పోతున్నారు!! బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కాటమోని కృష్ణ గౌడ్!!



కాటమోని కృష్ణ గౌడ్

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): వనపర్తి జిల్లా కేంద్రంలో గత కొన్ని సంవత్సరం నుంచి బిజెపి పార్టీలో చురుకుగా యువత పనిచేసినప్పటికీ సీనియర్ నాయకులుగా ఎదురుగలేకపోతున్నారని వనపర్తి జిల్లా ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కాటమోని కృష్ణ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు, బిజెపిలో యువకులు నాయకులుగా ఎదుగుతున్న తరుణంలో కొంతమంది సీనియర్ నాయకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన అన్నారు, కొంతమంది గ్రూపు రాజకీయాలు చేసి మొదటి నుంచి పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలను గుర్తించకుండా మధ్యలో వచ్చిన నాయకులకు గుర్తింపు ఇస్తున్నారని అన్నారు, మధ్యలో వచ్చిన నాయకులకు పదవులు కట్టబెడుతున్నారని ఆయన ఆరోపించారు,పార్టీలో సరియైన ప్రోత్సాహం కరువై ఎంతోమంది బీజేపీ లో ఆవేదనతో రగిలిపోతున్నారని ఈ సందర్భంగా ఆయన తన విచారాన్ని వ్యక్తం చేశారు, బిజెపిలో గతంలో పనిచేసిన నాయకుల వల్ల కార్యకర్తలు ఇప్పటికి కార్యకర్తలు గానే మిగిలిపోతున్నారని కొందరి వల్ల పార్టీలో ఉన్నత పదవులకు ఎదగలేకపోవడం బాధాకరమని అన్నారు, ఇప్పటికి పార్టీని నమ్ముకుని పార్టీ కోసం నిరంతరం అహర్నిశలు కృషి చేస్తున్నారని ముఖ్యంగా రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో వనపర్తి పట్టణ మున్సిపాలిటీ చైర్మన్ పదవి బిజెపి గెలవడం ఖాయమని ఎదుగుతున్న నాయకులను కార్యకర్తలను గుర్తించి వచ్చే ఎన్నికల్లో అందరిని కలుపుకొని పోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు, సమిష్టిగా ఉన్నప్పుడే అధికారం సాధ్యమవుతుందని ఈ విషయాన్ని పార్టీ పెద్దలు సీనియర్ నాయకులు గమనించి కష్టపడ్డ కార్యకర్తలకు గుర్తింపు ఇవ్వడమే కాక వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో సీట్లు కేటాయించాలని రోజురోజుకు విస్తరిస్తున్న వనపర్తి పట్టణ జనాభా ప్రకారం గతంలో ఉన్న 33 వార్డులను 45 వార్డులుగా విభజించాలని బిసి కులగన కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే చేపట్టాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు,బీసీ కులగన చేస్తే బీసీలలో మహిళలతో పాటు యువకులకు అవకాశాలు దక్కుతాయని ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జనాభా ప్రాతిపదికన బీసీలకు రిజర్వేషన్లు పెంచాలని రాజకీయ రంగాలలో బీసీలు వెనుకబడి పోతున్నారని రిజర్వేషన్ల ఫలాలు అందక నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, అంతేకాక వనపర్తి మున్సిపాలిటీలో అనేక సమస్యలతో ప్రజలు నిత్యం సతమతమవుతున్నారని విస్తరిస్తున్న పట్టణానికి అనుగుణంగా రోడ్ల విస్తరణ డ్రైనేజీలు, ఇతర అనేక సమస్యలు ఉన్నాయని అన్నారు, పట్టణ మున్సిపాలిటీలో సౌకర్యాలు కల్పించాలని కొత్తగా వెలసిన కాలనీలలో అభివృద్ధి పనులను వెంటనే చేపట్టాలని వివిధ వార్డులలో అనేక సమస్యలు దర్శనమిస్తున్నాయని ఇప్పటివరకు ప్రభుత్వం పట్టణాభివృద్ధి కోసం ఎలాంటి నిధులు మంజూరు చేయలేదని వెంటనే నిధులు మంజూరు చేసి పట్టణాభివృద్ధికి కృషి చేయాలని ఆయన సూచించారు, ఎక్కడ చూసినా కంప చెట్లు, మురికి నీరు, పారిశుద్ధ్యం లోపించి ప్రజలు డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ వంటి రోగాలకు గురవుతూ ఆసుపత్రుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, అంతేకాక ఒక్కొక్క వాడు ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్నాయని గతంలో ఉన్న ప్రభుత్వాలు అడ్డదిడ్డిగా వార్డుల విభజన చేశారని అన్నారు, అందువల్లనే ఏ వార్డు ఎక్కడ ఉందో అంతుచిక్క లేక పోతుందని కాటమోని కృష్ణ గౌడ్ అన్నారు, అంతేకాక ముఖ్యంగా వనపర్తి పట్టణ పరిసర ప్రాంతాలలో హిందూ స్మశాన వాటిక కోసం ప్రత్యేకంగా 10 ఎకరాల భూమి కేటాయించాలని ఇప్పుడున్న హిందూ స్మశాన వాటిక నిండి పోయిందని మరణిస్తున్న హిందువులు తమ భౌతిక కాయాలను దహన సంస్కారాలు చేయడానికి స్థలం లేక లక్షల రూపాయలు ఖర్చుపెట్టి సొంతంగా స్థలాలు కొనుగోలు చేసి ప్లాట్లలో మరణించిన శవాలను పూడ్చి పెడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, ఇతర మతస్తులు క్రైస్తవులకు ,ముస్లింలకు, స్మశాన వాటికలు ఉన్నాయని హిందువుల పట్ల ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని హిందువులకు ఎందుకు స్మశాన వాటిక లేదని ప్రశ్నించారు, ఎప్పుడో కొన్ని సంవత్సరాల క్రితం ఉన్న స్మశాన వాటికలో అత్యధిక జనాభా కలిగిన హిందువులు చనిపోయిన హిందూ మృతదేహాలను స్మశాన వాటికలో స్థలం లేక చనిపోయిన శవాలను నెల రోజులు గడవకముందే తొవ్వి బయటికి తీసి అదే స్థలంలో మరణించిన హిందు శవాలకు అంత్యక్రియలు చేస్తున్నారని అన్నారు, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి హిందూ స్మశాన వాటికకు భూమి కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు,

## యుపిఎస్ పాఠశాల లో బతుకమ్మ వేడుకలు



బయ్యారం (గౌతమ్ న్యూస్): రాష్ట్ర పండుగ బతుకమ్మ సంబరాలు మంగళవారం, మండల కేంద్రంలోని యుపిఎస్ రంగాపురం పాఠశాల లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థిని, విద్యార్థులు కలిసి బతుకమ్మ ఆటపాటలతో పాఠశాల వాతావరణం ఆహ్లాదకరంగా సాగాయి. ఈ కార్యక్రమంలో హెచ్ఎం నర్సింగరావు, ఉపాధ్యాయులు గూగులోత్ రామారావు,వెంకటేశ్వర్లు ,లింగయ్య ,రాంబాబు , మంగీలాల్, రమేష్ , లక్ష్మీనారాయణ,కుమారి, ప్రియాంక పాల్గొన్నారు.

## తెలంగాణ మోడల్ స్కూల్ లో బతుకమ్మ సంబరాలు





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి/(గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాల లో ముందస్తు బతుకమ్మ సంబరాలు, దసరా ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మోడల్ స్కూల్ లో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులుబతుకమ్మలతో పాఠశాలకు చేరుకొని ఆటపాటలతో సందడి చేశారు. మన సంస్కృతీ సంప్రదాయాలను గుర్తు చేసుకుంటూ బతుకమ్మ పాటలతో హోరెత్తించారు. రంగు రంగుల పూలను తెచ్చి బతుకమ్మలను తయారుచేశారు. సంప్రదాయ దుస్తులు ధరించి, రంగురంగుల బతుకమ్మలను కళాత్మకంగా పేర్చి విద్యార్థినులు, మహిళా ఉపాధ్యాయులు ఆడిపాడారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ముందుగా విద్యార్థులందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. తదుపరి బతుకమ్మ గొప్పతనాన్ని వివరించారు. బతుకమ్మలను కళాత్మకంగా పేర్చిన విద్యార్థులను అభినందించారు .ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి .ఉపేందర్ రావు, ఇన్చార్జి ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆధారాలు లేని తిరుమల లడ్డు



మెట్ పల్లి(గౌతమ్ న్యూస్): తిరుమల కల్తీ లడ్డు వివాదంపై ఎలాంటి ఆధారాలు లేవని సుప్రీంకోర్టు తాజాగా కీలక వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో వ్యాసకర్త కొమిరెడ్డి కపిల్ వార్త కథనం అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది. ఇటీవల తిరుమల కల్తీ లడ్డు వివాదంపై తనదైన శైలిలో అత్యంత లోతుగా విశ్లేషణ జరిపిన ఆయన నిరోధార ఆరోపణలతో దశాబ్దాల చరిత్ర కలిగిన నారా చంద్రబాబు నాయుడు తన రాజకీయ ప్రత్యర్థిని చిత్తు చేయడానికి ఆడిన నాటకంలో భాగమే తిరుమల కల్తీ లడ్డు వివాదం అని అభివర్ణించారు. ఆంగ్ల పత్రిక ది హిందూ సెప్టెంబర్ 24 నాటి తన సంపాదకీయంలో ప్రజల సున్నిత మనోభావాలతో కూడిన శ్రీవారి తిరుమల కల్తీ లడ్డు వివాదం వైయస్ జగన్మోహన్ రెడ్డిని హిందూ వ్యతిరేకిగా చిత్రీకరించేందుకు చంద్రబాబు నాయుడు చేసిన ప్రయత్నం హేయమైనది, గర్హనీయమైనదని అన్నారు. తిరుమల శ్రీవారి లడ్డు ఎలాంటి ఆధారాలు లేని వివాదమని తాజాగా సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో వ్యాసకర్త కొమిరెడ్డి కపిల్ వార్తా కథనం అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది

## జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య అధ్యక్ష కార్యవర్గ సభ్యులకు సన్మానం



మెట్ పల్లి(గౌతమ్ న్యూస్): కమ్మర్పల్లి మండలంలోని అతి పురాతనమైన పాటి హనుమాన్ దేవాలయంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు బెజ్జారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా నూతన అధ్యక్ష కార్యవర్గంలో ఆర్యవైశ్య నాయకులను ఘనంగా సన్మానం చేసినారు కమ్మర్పల్లి ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడైన రమణయ్య ను జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు మైలారపు లింబాద్రి ఘనంగా సన్మానం చేసినారు ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు బెజ్జారపు మురళి సార్ రామాలయ వ్యవస్థాపకులు రుక్మయ్య సార్ కమ్మర్ పెల్లి ఆర్యవైశ్య నాయకులు నల్ల గణేష్ గుప్తా ఆమెద నరేందర్ గుప్తా రాజు వసంత్ మెట్పల్లి ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షుడు మైలారం రాంబాబు నాయకులు కోరుట్ల నియోజకవర్గం ఆర్యవైశ్య రాజకీయ ఇంచార్జ్ భాశెట్టి హరీష్ చాద చందు కట్కం శంకర్ పాపట్టి అమర్నాథ్ తాటిపాముల లక్ష్మీపతి గంప శ్రీనివాస్ దొతుల లక్ష్మీనారాయణ ఎల్ మీ రవి కోట కిరణ్ ఎలగందుల జలంధర్ లక్ష్మీనరసయ్య చాద శ్రీను తదితరులు పాల్గొన్నారు



## సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా సూర ప్రవంతి



హైదరాబాద్(గౌతమ్ న్యూస్): సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర మహిళ అధ్యక్షురాలుగా సూర ప్రవంతి ని నియమిస్తూ సంస్థ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ప్రవంతి మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు సంతోషంగా ఉందని సమాజం మహిళ శక్తిని మేల్కొలుపుతూ జరుగుతున్న అవినీతిని అంతమొందించడానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. సముచిత స్థానం రావడానికి సహకరించిన జాతీయ ఉపాధ్యక్షులు ఏటి ఆంజనేయులు,జాతీయ ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షులు ఎలిగేండ్ల వెంకటేష్ లకు కృతజ్ఞతలు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేష్, రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు, వరంగల్ జిల్లా కన్వీనర్ విజయలత, మహేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, నమిండ్ల హరీష్, అక్కెల్లి పవన్ కళ్యాణ్, అక్కెల్లి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## చదరంగంలో ఆల్ ఇండియా యూనివర్సిటీకి ప్రియదర్శిని విద్యార్థి బిఎస్సి గణేష్ ఎంపిక

**ప్రియదర్శిని కళాశాల యాజమాన్యం నవీన్ బాబు, చలపతిరావు, నయీమ్ పాషా.**




భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : ఈనెల 29, 30న వరంగల్ కాకతీయ యూనివర్సిటీలో జరిగిన చదరంగం పోటీలో స్థానిక ప్రియదర్శిని కళాశాల విద్యార్థి బీఎస్సీ తృతీయ సంవత్సరం చదువుతున్న గణేష్ యూనివర్సిటీ లో ప్రథమ స్థానంలో నిలిచి ఆలిండియా యూనివర్సిటీకి ఎంపికైనట్లు కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు తెలిపారు. ఈ సందర్భముగా మంగళవారం కళాశాలలో కళాశాల డైరెక్టర్ శ్రీరామనేని చలపతిరావు ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ నయీం పాషా ప్రత్యేకంగా అభినందిస్తూ చెన్నైలో జరిగే ఆలిండియా యూనివర్సిటీ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి కాకతీయ యూనివర్సిటీకి మరియు చదువుతున్న కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించినారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రాయల వివేక్ పి.డి కాశిమల్ల రమేష్ మరియు అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## రాయితో కొట్టి గాయపరిచారని ఫిర్యాదు

టేకులపల్లి (గౌతమ్ న్యూస్): టేకులపల్లి మండలం 9 వ మైలుతండ గ్రామానికి చెందిన భూక్య సరోజ మరియు బానోత్ శ్రావణి లను రాయితో కొట్టాడని అదే గ్రామానికి చెందిన భూక్య రాములు సన్నాఫ్ సంక్రియ (లేట్) అనే వ్యక్తి భూతగాదాల విషయంలో కోపంతో వారి ఇరువురిపై రాయితో కొట్టాడని భూక్యసరోజ కుమారుడైన భూక్య వినోద్ టేకులపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా ఎస్సై పి సురేష్ కేసు నమోదు చేయడం జరిగింది.

## రాయలసీమను గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మారుస్తాం



పుచ్చకాయలమడ(కర్నూలు): రాయలసీమను గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మారుస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. సోలార్, విండ్ పవర్ ఉత్పత్తి చేయడం ద్వారా ఈ ప్రాంతంలో 7.5 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. కర్నూలు జిల్లా పుచ్చకాయలమడలో నిర్వహించిన గ్రామసభలో సీఎం ప్రసంగించారు. "వర్క్‌ఫ్రమ్ హోమ్‌కు శ్రీకారం చుట్టాలనేది నా ఆలోచన. గ్రామాల్లో వర్క్ స్టేషన్లు ఏర్పాటు చేయడం ద్వారా సొంతూరులోనే ఉండి ఉద్యోగం చేసుకోవచ్చు. గత ప్రభుత్వంలో సీఎం మీటింగ్ అంటే పరదాలు కట్టేవారు.. చెట్లు కొట్టేసే వారు. గతంలో సీఎం మీటింగ్ అంటే ప్రజలకు నరకం కనిపించేది. కూటమి ప్రభుత్వం వచ్చాక పింఛను రూ.4వేలకు పెంచాం. ఒకటో తేదీన అధికారులు మీ ఇంటికొచ్చి పింఛను ఇస్తున్నారు. పింఛన్ల పంపిణీ శాశ్వతంగా కొనసాగిస్తాం. ఒకప్పుడు ఉద్యోగులకు జీతాలు సరిగా వచ్చేవి కావు. ఇప్పుడు ఉద్యోగులకు నెలనెలా జీతాలు, పింఛన్లు ఇస్తున్నాం. జీతాల గురించి ఎవరూ ఆందోళన చెందవద్దు. ఎన్నికల్లో ఎంతో చైతన్యంతో కూటమికి ఓట్లు వేశారు. జగన్ వెళ్తూ వెళ్తూ ఖజానా ఖాళీ చేసి వెళ్లారు. మీరు ఎక్కువ మంది కూటమి ఎంపీలను గెలిపించి మంచి పనిచేశారు. గత ఐదేళ్లలో ఒక్క ఎకరాకు నీరివ్వలేదు. వైకాపా ప్రభుత్వం చేసిన విధ్వంసం అంతాఇంతా కాదు. పైసా ఖర్చు లేకుండా రాజముద్రతో పట్టాదారు పాస్‌పుస్తకాలు ఇచ్చే బాధ్యత మాది. ఇప్పటికే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేశాం. రీ సర్వే పేరుతో ప్రజల భూముల సరిహద్దులు చెరిపేశారు.. వాటిని సరిచేస్తున్నాం. ప్రభుత్వానికి వచ్చిన ఫిర్యాదుల్లో సగం భూ సమస్యలే ఉన్నాయి. భూ సమస్యలపై అనేక ఫిర్యాదులు వస్తున్నాయి. పోలవరం ప్రాజెక్టు పనులు ప్రారంభించాం.. రాయలసీమలో ప్రతి ఎకరాకు నీళ్లివ్వాలనేది నా లక్ష్యం. కర్నూలు నుంచి బళ్లారికి జాతీయ రహదారి తెస్తాం. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుచేస్తాం. మెరుగైన మద్యం పాలసీ తీసుకొచ్చాం. రూ.100 కోట్లతో మద్యం మాన్పించే కార్యక్రమం చేపడతాం. ఓర్వకల్లులో పరిశ్రమలు ఏర్పాటు చేస్తాం. దీపావళి నుంచి మహిళలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు. గ్యాస్ సిలిండర్ పంపిణీని దీపావళి రోజు ప్రారంభిస్తాం. మహిళలకు ఏడాదికి 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తాం. వాలంటీర్లు లేకపోతే ఏం చేయలేరన్నారు. వాళ్లు లేకపోయినా పింఛన్లు పంపిణీ చేస్తున్నాం. వాలంటీర్లను ఏం చేయాలో ఆలోచిస్తున్నాం" అని సీఎం తెలిపారు.

## సుప్రీంకోర్టు జడ్జీలు కన్‌ఫ్యూజ్ అయ్యారట..




**అమరావతి,:** ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన తిరుమల శ్రీవారి లడ్డూ తయారీపై నెలకొన్న వివాదంలో దేశ అత్యున్నత న్యాయస్థానం జోక్యం చేసుకోవడంతో రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటోన్నాయి. లడ్డూ తయారీ కోసం వినియోగించే నెయ్యి తయారీలో ఎలాంటి కల్తీ జరగలేదంటోన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల వాదనలు మరింత బలపడ్డాయి. తిరుమల లడ్డూ తయారీలో నెయ్యికి బదులుగా జంతువుల కొవ్వును వినియోగించి గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అపవిత్రం చేసిందంటూ చంద్రబాబు ఆరోపణలు గుప్పించిన విషయం తెలిసిందే. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రులు నారా లోకేష్, వై సత్యకుమార్ సహా పలువురు జనసేన, భారతీయ జనతా పార్టీ నాయకులు దీనిపై ఓ ఉద్యమమే సృష్టించారు. పవన్ కల్యాణ్ ఏకంగా ప్రాయశ్చిత్త దీక్షకు దిగారు. వైసీపీ ప్రభుత్వం చేసిన తప్పునకు తాను ప్రాయశ్చిత్తం చేసుకుంటాననంటూ దీక్ష చేపట్టారు. ఇందులో భాగంగా విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి గుడి మెట్లను సైతం శుభ్రపరిచారాయన. ఇంకో రెండు రోజుల్లో ఈ దీక్ష ముగియాల్సి ఉంది. చంద్రబాబు చేసిన ఆరోపణల్లో వాస్తవాలేమిటనేది దేశ ప్రజలకు తెలియాలనే ఉద్దేశంతో బీజేపీ ఎంపీ సుబ్రహ్మణ్య స్వామి వేసిన పిటీషన్‌పై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. కల్తీ జరిగిందనడానికి ఎలాంటి సాక్ష్యాధారాలు లేవని తేల్చి చెప్పింది. చంద్రబాబును తప్పుపట్టింది. రాజకీయాలకు కనీసం దేవుళ్లనయినా దూరంగా పెట్టాలంటూ హితబోధ చేసింది. దీనిపై పవన్ కల్యాణ్ స్పందించారు. తాజాగా విజయవాడలో తనను కలిసిన కొద్దిమంది విలేకరులతో మాట్లాడారు. తిరుమల లడ్డూ కల్తీ గురించి సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలపై తన అభిప్రాయాలను క్లుప్తంగా వెల్లడించారు. తిరుమల లడ్డూ తయారీలో వినియోగించే నెయ్యిలో కల్తీ జరగలేదని సుప్రీంకోర్టు న్యాయమూర్తులు ఎక్కడా చెప్పలేదని పవన్ కల్యాణ్ అన్నారు. విచారణ జరుగుతున్న సమయంలో తమకు అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా మాత్రమే న్యాయమూర్తులు అలా చెప్పి ఉంటారని తాను అనుకుంటున్నట్లు వివరించారు. నెయ్యి కల్తీపై అందిన ల్యాబొరేటరీ నివేదికల్లో పొందుపరిచిన తేదీల్లో కొంత గందరగోళం ఉందని జడ్జీలు చెప్పారని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. వాటిపై స్పష్టత ఇస్తామని చెప్పారు. ఒక్క ప్రసాదం విషయంలోనే కాకుండా గత అయిదు సంవత్సరాల్లో ఎలాంటి ఉల్లంఘనలు చోటు చేసుకున్నాయో వాటన్నింటిపైనా తాము ముందుకే వెళ్తామని,

# ఉమ్మడి కుటుంబాలు పతనమై - ఒంటరితనం చేరువై



భారతదేశంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ అనేది ఒక ప్రాచీన సామాజిక నిర్మాణం, ఇది అనేక తరాల వారసులు ఒకే ఇంట్లో నివసించే విధానం. ఈ వ్యవస్థ భారతీయ సంస్కృతి, సంప్రదాయం, సామాజిక సంబంధాలకు బలమైన పునాది. అలాగే ఉమ్మడి కుటుంబ వ్యవస్థ అనేది ఆర్థిక, భావోద్వేగ, సాంస్కృతిక పరిరక్షణకు ఎంతగానో సహాయపడుతుంది. ఈ రకమైన వ్యవస్థ వల్ల గాఢమైన అనుబంధాలు,సామూహికత,పరస్పరదసహకారం ప్రోత్సహింపబడతాయి. ఒకే ఇంట్లో తల్లి, తండ్రి, పిల్లలు, పూర్వీకులు కలిసి నివసించడం వల్ల కుటుంబ సభ్యుల మధ్య గాఢమైన అనుబంధం ఏర్పడుతుంది. ఈ వ్యవస్థ ఆర్థిక ప్రయోజనాలను కుడా అందిస్తుంది.

భారతీయ సంస్కృతికి ముఖ్యమైనప్పటికీ..

ఒకరికొకరు ఆర్థిక భారాలు పంచుకోవడం వల్ల కుటుంబ సభ్యులందరికీ ఆర్థిక భద్రత ఉంటుంది. పిల్లలు పెద్దవారితో కలిసి పెరగడం వల్ల మంచి విలువలు, ఆచారాలు నేర్చుకోవడంతో పాటు వారి వ్యక్తిత్వం, నైతికత, సామాజిక నైపుణ్యాలు మెరుగవుతాయి. ఉమ్మడి కుటుంబం భారతీయ సాంస్కృతిక విలువలను పరిరక్షిస్తుంది. ఉత్సవాలు, ఆచారాలు, సంప్రదాయాలను ప్రతి తరమూ ఒకే విధంగా పాటించడం ద్వారా ఈ విలువలు నిలుస్తాయి. అయితే ఆధునిక సమాజంలో సాంప్రదాయాలు, జీవన విధానాలు మారడం వల్ల ఉమ్మడి కుటుంబ వ్యవస్థలో అనేక పర్యవసానాలు చోటుచేసుకుంటున్నాయి. యువత అధునిక ఆలోచనలను కలిగి ఉండడం వల్ల ఉమ్మడి కుటుంబంలో సర్దుకుపోవడం కష్టంగా మారుతుంది. ఉమ్మడి కుటుంబ వ్యవస్థలో సమకాలీన సవాళ్ళను ఎదుర్కొని, సమగ్రత, సహకారం, సామూహికతలకు ప్రాధాన్యత ఇస్తూ ఈ వ్యవస్థను కొనసాగించడం అనేది భారతీయ సంస్కృతికి ఎంతో ముఖ్యమైనప్పటికి ఆ రకమైన దిద్దుబాటు చర్యలు లేకపోవడం విచారకరం. ఇదే క్రమంలో మానవ జీవితంలో చాలా సంక్లిష్టతలను తెచ్చే దశలలో వృద్ధాప్యం ఒకటి. మారుతున్న సామాజిక పరిస్థితుల నేపథ్యంలో మనిషికి వృద్ధాప్యం అన్నది ఒక పెద్ద సమస్యగా మారుతోంది. తాము వృద్ధులమైతే ఎలా జీవిస్తామో అని వయసులో ఉన్న వారు కూడా ఆందోళన చెందే పరిస్థితులు సమాజంలో ఏర్పడుతున్నాయి. భారీగా ఆస్తులు సంపాదించి ఇచ్చినా, కష్టపడి ఉన్నత చదువులు చదివించినా తమ పిల్లలు తమను ఆదరిస్తారో లేదో అన్న భయం చాలామందిలో నెలకొంది. కొందరు వారసులు పెద్దల పేరున ఉన్న ఆస్తులన్నింటిని తమ పేరున మార్చుకున్న తర్వాత వారిని నిర్లక్ష్యం చేస్తున్న ఉదంతాలు అనేకం చూస్తున్నాం. వృద్ధాప్యంలో శారీరకంగా బలహీనపడతాము, మానసికంగా నిష్క్రియాత్మకంగా ఉంటాము. వివిధ వ్యాధులు మన మనస్సు, శరీరాన్ని ప్రభావితం చేస్తాయి. ముసలి శరీరం కూడా తనంతట తానుగా సహాయం చేసుకోలేకపోతుంది. అన్నింటికంటే వృద్ధాప్యం అత్యంత సంక్లిష్టకరమైన విషయం ఏమిటంటే, మనకు బాగా దగ్గరగా ఉండే వ్యక్తులు లేదా మనం ఎల్లప్పుడూ అవసరంలో ఉంటామని భావించే వ్యక్తులు మనలను విడిచిపెట్టడం. ఇలాంటి పరిస్థితులకు కారణం ఒకరకంగా ఉమ్మడి కుటుంబ వ్యవస్థ పతనం కావడం.

వృద్ధాశ్రమాలు ప్రత్యామ్నాయంగా మారి..

నగరీకరణ, ఆధునికత, ఉద్యోగ సంబంధిత మార్పులు కుటుంబ విభజనలకు దారి తీస్తున్నాయి. యువత ఉద్యోగాలు, విద్య, ఇతర అవకాశాల కోసం పెద్ద ఎత్తున నగరాలకు వలస పోవడం వలన పాతతరం వృద్ధులు ఒంటరిగా మిగిలి పోతున్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం, భారతదేశంలో 60 సంవత్సరాల పైబడి ఉన్న వ్యక్తుల సంఖ్య 10.38 కోట్లు (సుమారు 8.6%)గా ఉండగా 2021 నాటికి ఈ సంఖ్య 14.3 కోట్లు (సుమారు 10.1%)కు చేరుకుంది. 2050 నాటికి ఇది 19.5 శాతానికి పెరగనుంది. అలాగే వృద్ధుల జనాభాలో స్త్రీలు ఎక్కువగా ఉన్నారు. 2011 లెక్కల ప్రకారం, 1000 మంది వృద్ధ పురుషులకు 1033 మంది వృద్ధ స్త్రీలు ఉన్నారు. 2021 నాటికి ఈ నిష్పత్తి 1000:1060 గా మారింది. ఇటీవల కేంద్ర గణాంకాల మంత్రిత్వ శాఖ " భారతదేశంలో మహిళలు - పురుషులు 2023 " పేరుతో విడుదల చేసిన నివేదిక ప్రకారం 2036 నాటికి దేశ జనాభాలో 15 ఏళ్ల లోపు బాలల శాతం తగ్గి 60 ఏళ్ళు పైబడిన వృద్ధుల జనాభా పెరగనుంది. 2026లో దేశ జనాభా 142.59 కోట్లకు చేరుకోగా వీరిలో 15 ఏళ్ల లోపు బాలలు 24.4 శాతం ఉండగా అది 2036 నాటికీ 20.5 శాతానికి పడిపోనుంది. ఇదే కాలానికి 60 ఏళ్ళు పైబడిన పురుష వృద్ధుల జనాభా 10.7 శాతం నుండి 12 శాతానికి, మహిళల్లో 13.4 శాతం నుండి 16 శాతానికి పెరగనుంది.ఈ పరిస్థితిలో వృద్ధాశ్రమాలు (%ూశ్రీః ూాస్త్రవ ఎశీఎవం%) ఒక ప్రత్యామ్నాయంగా మారాయి. వృద్ధులు తమ పిల్లల దగ్గర ప్రాముఖ్యత కోల్పోవడం లేదా పిల్లలు వృద్ధులను చూసుకోవడానికి సమయం లేకపోవడం వంటి కారణాల వలన వృద్ధాశ్రమాల అవసరం పెరిగింది. వృద్ధాశ్రమాలు వృద్ధులకు ఆహారం, వైద్యం, మరియు సామాజిక సహాయం అందించే ప్రదేశాలుగా మారాయి. కానీ వృద్ధాశ్రమాలలో ఉన్న వృద్ధుల అనుభూతి, మానసిక, మరియు భావోద్వేగ అవసరాలను తీర్చుకోవడం చాలామందికి కష్టంగా ఉంటుంది. గణాంకాలను పరిశీలిస్తే, భారతదేశంలో వృద్ధాశ్రమాల సంఖ్య దాదాపు 700 పైచిలుకు ఉండగా ఎక్కువ వృద్ధాశ్రమాలు కేరళలో ఉన్నట్లు వెల్లడైంది. దేశంలో ఉన్న అన్ని వృద్ధాశ్రమాలలో దాదాపు 46 శాతం వృద్ధాశ్రమాలు ఉచితంగా సేవలు అందిస్తున్నాయి. వృద్ధాశ్రమాల సంఖ్య పెరుగుదలకు ప్రధాన కారణం వ్యక్తిగత స్వేచ్ఛ, ఆర్థిక స్వాతంత్ర్యం, మరియు కుటుంబ బాధ్యతలను తగ్గించుకోవాలని యువత ప్రయత్నించడం.

ఎక్కువైన వేధింపులు..

భారతదేశంలో ఆధునిక కాలంలో వృద్ధులు, తల్లిదండ్రుల సంరక్షణపై పిల్లల బాధ్యత మరియు చర్యలు ఒక ప్రధాన సామాజిక అంశంగా మారాయి. ఈ విషయంపై వాదనలు, చర్చలు మరియు నిబంధనలు అనేక మార్గాల్లో అభివృద్ధి చెందుతున్నాయి. పురాతన కాలంలో, కుటుంబ వ్యవస్థలు ఎక్కువగా సామాజిక మరియు మతపరమైన నియమాలకు అనుగుణంగా ఉండేవి, కానీ ఆధునిక కాలంలో వాస్తవాలు మరియు శ్రేయస్సు కొరకు కొత్త మార్గాలను అన్వేషించాల్సి వచ్చింది. అధునిక కాలంలో, కుటుంబ వ్యవస్థలు మరియు జీవనశైలిలో మార్పులు వచ్చాయి. ఈ మార్పుల వల్ల, తల్లిదండ్రుల సంరక్షణపై పిల్లల బాధ్యతలు కూడా మార్చబడినాయి. ఇక పెద్దలు మరియు చిన్న పిల్లల మధ్య సంబంధాలు కూడా మారిపోయాయి. ఆధునిక సమాజంలో పెరుగుతున్న జీవన వ్యయాలు, పని ఒత్తిడి, మరియు తీరిక లేని సమయం వలన పిల్లలు తమ తల్లిదండ్రుల ఆర్థిక, శారీరక మరియు మానసిక అవసరాలను తీర్చడాన్ని విస్మరిస్తున్నారు. తల్లితండ్రులు, వృద్ధులు, వయో వృద్ధులను వారి కుటుంబాలు, పిల్లలు చూసుకోకపోవడం, వారిని మానసికంగా నిర్లక్ష్యం చేయడం, శారీరక, ఆర్థిక మద్దతు ఇవ్వక పోవడం లాంటి ఘటనలు చోటు చేసుకోకుండా గతంలోనే చట్టాలు తయారయ్యాయి. "తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్ల నిర్వహణ, సంక్షేమ చట్టం, 2007 కింద తల్లితండ్రుల, వృద్ధుల సంరక్షణ, రక్షణపై ఆయా కుటుంబ సభ్యులు బాధ్యత వహించాల్సి ఉంది. అలాగే వృద్ధులకు భరోసా కల్పించేందుకు దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ మెయింటెనెన్స్ అండ్ వెల్ఫేర్ ఆఫ్ పేరెంట్స్ అండ్ సీనియర్ సిటిజన్స్ రూల్స్ - 2011 పేరుతో 2007లో కేంద్రం చేసిన చట్టానికి అనుబంధంగా కొన్ని కీలక సవరణలు చేసింది. తెలంగాణ ప్రభుత్వం చేసిన ఈ సవరణ ప్రకారం వృద్ధ తల్లిదండ్రులను విస్మరిస్తే వారు సంపాదించిన ఆస్తులు తిరిగి వాపస్ తీసుకునే అవకాశం ఉంది. 2019 లో వయోవృద్ధుల కోసం దేశంలో మొదటిసారిగా తెలంగాణ ప్రభుత్వం 14567 నంబర్‌తో హెల్ప్ లైన్ కూడా ఏర్పాటు చేసింది. ఈ హెల్ప్ లైన్ కి వచ్చిన కాల్స్ విశ్లేషించగా 46 శాతం మంది వృద్ధ మహిళలు, 54 శాతం మంది వృద్ధపురుషులు వేధింపులకు గురవుతున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. వృద్ధులను వేధింపులకు గురి చేస్తున్న వారిలో 56 శాతం మంది కొడుకులు, 13 శాతం మంది కోడళ్ళు, ఏడు శాతం మంది కూతుళ్లు ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఉమ్మడి కుటుంబ వ్యవస్థ క్షీణించడం వలన వృద్ధుల సంరక్షణలో ఉన్న సవాళ్లను, వృద్ధాశ్రమాల పెరుగుదల కారణాలను విశ్లేషించడం అనేది అవసరం. సమాజంలో ఎన్ని మార్పులు వచ్చినప్పటికి వృద్ధుల సంరక్షణకు మరింత శ్రద్ధ ఇవ్వడం, వారికి సరైన మానసిక, భావోద్వేగ, మరియు ఆరోగ్య సహాయం అందించడం అనేది మనందరి బాధ్యత. వృద్ధులు తమ జీవితాలను సుఖసంతోషాలతో గడపడానికి వారి పిల్లలు, కుటుంబ సభ్యులు, మరియు సమాజం అందరూ కలిసి పని చేయాలి. వృద్ధులు వారి చివరి దశలో ఆనందంగా, గౌరవంగా జీవించేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలి.

## రక్తదాతలను అభినందించిన హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య




హన్మకొండ (గౌతమ్ న్యూస్): " జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం " నిఫా 25వ వసంతాల సందర్భంగా , అహ్మదియ్య ముస్లిం యూత్ వరంగల్ మరియు యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి సంయుక్త ఆధ్వర్యంలో 01 అక్టోబర్ , 2024 మంగళవారం రోజున రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ సుబేదారి , హనుమకొండ లో తలసేమియా బాధితులను కాపాడేందుకు మెగా రక్తదాన శిభిరంను ఏర్పాటు చేసి రక్తదానం చేయడం జరిగినది. ఈ రక్తదాన శిబిరానికి ముఖ్య అతిధిగా హనుమకొండ జిల్లా కలెక్టర్ మరియు రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు పి. ప్రావీణ్య విచ్చేసి ప్రారంభించి రక్తదాతలకు సర్టిఫికెట్లు అందచేయడం జరిగినది. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానం తో సమానమని , ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా రక్తదానం చేయడానికి ముందుకు రావాలని కోరారు. ఇతరుల ప్రాణాలను కాపాడేందుకు తమ రక్తాన్ని దానం చేసిన రక్తదాతలను అబినందించినారు. అనంతరం తలసేమియా బాధితులకు కలెక్టర్ పండ్లు పంపిణి చేయడం జరిగింది. తలసేమియా పిల్లల కోసం మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన అహ్మదియ్య ముస్లిం యూత్ వరంగల్ ముహమ్మద్ అహ్మద్ పాషా , యువ నేతాజీ ఫౌండేషన్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) , గుల్లెపెల్లి శివ కుమార్ (రెడ్ క్రాస్), ఆర్గనైజర్లను , రక్తదాతలను రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ పక్షమున అబినందించినారు. ఈ రక్తదాన శిబిరం లో హనుమకొండ రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి , కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి , జిల్లా పాలకవర్గ సభ్యులు పొట్లపల్లి శ్రీనివాస్ రావు , రెడ్ క్రాస్ డాక్టర్ జి. కిషన్ రావు , నిఫా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు యాదవ్ రాజు , యువ నేతాజీ ఫౌండేషన్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) , అహ్మదీయ ముస్లిం కమ్యూనిటీ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు ముహమ్మద్ లతీఫ్ షరీఫ్,స్థానిక వరంగల్ అధ్యక్షులు ముహమ్మద్ సలీం , ఉమ్మడి జిల్లా యూత్ అధ్యక్షులు ముహమ్మద్ అహ్మద్ పాషా , స్థానిక యూత్ అధ్యక్షులు కబీర్ పాషా , స్థానిక మిషనరీ ఇంచార్జి అయాన్ అహ్మద్ పాషా , సర్కిల్ ఇంచార్జి ఆసిఫ్ ఖాదిం , ఉమ్మడి వరంగల్ జిల్లా హ్యూమానిటీ ఫ్రస్ట్ ఇంచార్జి ముహమ్మద్ లతీఫ్ , జిల్లా కమిటీ సభ్యులు ఖలీముల్లాహ్ , వివిధ గ్రామాల అహ్మదీయ మౌల్వీలు , మహిళా అధ్యక్షురాలు నజీమా , జనరల్ సెక్రటరీ రుబీనా , తలత్ సలీం , కానిస్టేబుల్స్ : బొట్టు కమలాకర్ , జయరాజ్ , భాస్కర్ , కోలా రాజేష్ , ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ , అలువల పృథ్వి , ఉప్పరపల్లి రాజ్ కుమార్ , మునిగాల రాంప్రసాద్ , అనిల్ , పల్లె రాజిరెడ్డి , రవి కుమార్ , దేవేందర్ , కిషోర్ , రెడ్ క్రాస్ సిబ్బంది కరుణ శ్రీ , కల్పనా , రాజు , సుజాత గార్లు పాల్గొన్నారు. రక్తదాన శిబిరంలో 50 మంది రక్తదాతలు స్వచ్ఛందంగా రక్తదానం చేయడం జరిగింది.

# ఇంకెన్నాళ్ళు ఈ 'వివక్షా రాగం '!




'నీళ్ల-నిధులు-నియామకాల 'మీద ఆంధ్రవారి పెత్తనం సాగుతోందని, తెలంగాణ వారి పట్ల వివక్ష చూపుతున్నారనే ప్రచారంతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం ఉవ్వెత్తున సాగింది. ఆ ఉద్యమానికి సారథ్యం వహించిన వ్యక్తులు, శక్తులు స్వరాష్ట్రం వస్తే అందరికీ ఉద్యోగాలొస్తాయని, పల్లెలు సశ్యశ్యామలమవుతాయని, ధనిక రాష్ట్రమైన తెలంగాణలో అందరూ అభివృద్ధి చెందుతారని ప్రజలను నమ్మించారు. ఆ ఉద్యమానికి నాయకత్వం వహించిన వారంతా రాజకీయ ఊసరవెల్లులు, పాతకాపులే! అటువంటి వారిని ప్రజలు నమ్మడానికి ప్రధాన కారణం వాళ్ల పల్లకీ మోసిన వామపక్ష, విప్లవ పార్టీలు, మేధావులనే చెప్పుకోవాలి. పదేళ్ల పాలన అనంతరం ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి చెంది కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఇప్పుడు ప్రతిపక్ష పార్టీగా మారిన బీఆర్ఎస్ ఏదోలా తెలంగాణ సెంటిమెంట్ రెచ్చగొట్టి తిరిగి ప్రజలలో కోల్పోయిన పట్టు సాధించాలనే ప్రయత్నంలో ఉంది. దానిలో భాగంగానే తాజాగా ' తెలంగాణ రచయితలు వివక్షకు గురవుతున్నారనే'వాదన ముందుకు తెచ్చినట్టుగా అనుమానం కలుగుతోంది.

స్వరాష్ట్ర సాధనే పరిష్కారమని..

నిజాం రాచరికం కాలం నుండి తెలంగాణ ప్రజలతో మమేకమై, ఎన్నో నిర్బంధాలు, ఆటుపోట్లు ఎదుర్కొంటూ, ప్రాణ త్యాగాలతో పల్లెపల్లెలో కమ్యూనిస్టులు విశ్వసనీయత పొందారు. వారి వారసులుగా నక్సలైట్లుగా పిలువబడే యంయల్ పార్టీలు అదే సంప్రదాయాన్ని, విశ్వసనీయతను కొనసాగించాయి. కమ్యూనిస్టులు సృష్టించిన ప్రజాసాహిత్యం, సాంస్కృతిక కళారూపాలు ఎంతో ఆదరణకు నోచుకున్నాయి. అటువంటి కమ్యూనిస్టు/నక్సలైట్ పార్టీలు (ఒకటి రెండు మినహాయించి) ఈ స్వరాష్ట్ర సాధననే అన్ని సమస్యల పరిష్కారానికి మార్గమని పిలుపునివ్వడంతో ఆనాటి రాజకీయ నాయకత్వానికి ప్రజలలో దూసుకు పోవడానికి దారి దొరికింది! ఇహ కమ్యూనిస్టులు తమ పార్టీ పంథా ప్రచారానికి నిర్దేశించబడిన సాహితీ సాంస్కృతిక కళారూపాలన్నింటినీ దొరల ఎజెండాకు తాకట్టు పెట్టారు. ఫలితంగా పెద్దఎత్తున ప్రజాఉద్యమం చెలరేగింది. యువకులు, విద్యార్థులు నిర్బంధాలనెదిరించి పోరాడారు. ప్రాణ త్యాగాలు చేశారు. ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది.

రచయితల్నీ, కళాకారుల్నీ టోకున కొనేశారు!

ప్రజల పోరాటాలు, త్యాగాల మీద అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ నాయకత్వం పదేళ్ల పాటు ఇష్టారాజ్యంగా దోపిడీ పాలన కొనసాగిస్తూ తన పాలకవర్గ స్వభావాన్ని బైటపెట్టుకుంది. అది అధికారంలోకి రావడానికి తోడ్ప డిన ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో పనిచేసిన కమ్యూనిస్టు/యం-యల్ నాయకుల్లో కొందరిని తనవైపు తిప్పుకుని వాళ్లకు పదవులు కట్టబెట్టి లోబరుచుకుంది. ఎన్నో దశాబ్దాల కృషితో ఏర్పర్చుకున్న వామపక్ష సాహితీ, సాంస్కృతిక కళారూపాలను, కళాకారులను హైజాక్ చేసి తన దర్బార్‌లో వందిమాగధులుగా, తన పార్టీ /ప్రభుత్వ సాంస్కృతిక సైన్యంగా మార్చుకుంది. మరోవైపు గత ప్రభుత్వాల ఒరవడిలోనే తీవ్ర నిర్బంధాన్ని, కేసుల పరంపరను, ఎన్‌కౌంటర్లను అమలుచేసి విప్లవోద్యమాలను అణచివేసింది. అప్పటికి గాని ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని ఒళ్ళుమరచి బలపరిచిన విప్లవ శక్తులకు కళ్ళు తెరుచుకోలేదు. అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది.

పదేళ్ల మౌనం తర్వాత వివక్ష గుర్తొస్తోందా?

పదేళ్ల పాలన అనంతరం ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి చెంది కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఇప్పుడు ప్రతిపక్ష పార్టీగా మారిన బీఆర్ఎస్ ఏదోలా తెలంగాణ సెంటిమెంట్ రెచ్చగొట్టి తిరిగి ప్రజలలో కోల్పోయిన పట్టు సాధించాలనే ప్రయత్నంలో ఉంది. దీనిలో భాగంగానే తాజాగా ' తెలంగాణ రచయితలు వివక్షకు గురవుతున్నారనే' వాదన ముందుకు తెచ్చినట్టుగా అనుమానం కలుగుతోంది. తెలుగు భాష పేరిట ఆంధ్ర రచయితలు ఆధిపత్యం చలాయిస్తున్నారని, వాళ్ళ సభలు, ప్రచురణలు, కార్యకలాపాలలో తెలంగాణ వారిపట్ల వివక్ష చూపుతున్నారని ఇటీవల ఒక ప్రకటనలో విమర్శించారు. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డులలో తెలంగాణ రచయితలకు దక్కింది తక్కువేనని ఎత్తి చూపారు. ఇక నుండి ఆంధ్ర వాళ్ళ సభలు ఆంధ్రలోనే జరుపుకోవాలని, తెలుగు భాష ముసుగులో ఆధిపత్యం చలాయిస్తే ఊరుకోమని హెచ్చరించారు.

రాజకీయ నిరుద్యోగుల కొత్త నాటకం

ఒక కుల, అస్తిత్వ వాది అయిన రచయిత పేరున వచ్చిన 'మీది మీదే మాది మాదే 'అనే ఆ ప్రకటన మీద తెలంగాణ రచయితలు కొందరు సంతకాలు చేశారు. వారిలో బీఆర్ఎస్ పాలనలో అధికార పదవులనుభవించి ఇప్పుడు రాజకీయ నిరుద్యోగులుగా మారిన రచయితలే ముందు వరసన ఉండడంతో ఆ అనుమానం మరింత బలపడుతోంది. వారితో పాటు, రకరకాల వామపక్ష నేపథ్యం నుంచి వచ్చిన వాళ్ళున్నారు. ఇదంతా కూడా ఆరిపోయిన తెలంగాణ కుంపటిని మళ్ళీ రగల్చాలనే ప్రయత్నంగా కనబడుతోంది. అంతేకాదు, అధికారం కోల్పోయిన దొరలకు తిరిగి విశ్వసనీయత ఆపాదించేందుకు, కవులు, కళాకారులను పోగేసే కార్యక్రమం లాగుంది. ఈ ప్రకటనలో తెలుగు ప్రజల మధ్య వైషమ్యం పెంచేలా, రెచ్చ గొట్టే వ్యాఖ్యలున్నాయి. ఈ ప్రకటన సంతకాలలో సమైక్య రాష్ట్రాన్ని బలపరచిన సీపీఎం అనుయాయ 'సాహి తి' సంఘ రాష్ట్ర నాయకులుండడం ఆశ్చర్యకరం!

వీరే ఫత్వాలు జారీ చేస్తే ఎలా?

ఆంధ్ర ప్రాంత రచయితలు తమకు నచ్చిన పేరుతో దేశంలో ఎక్కడైనా సభలు పెట్టుకునే హక్కు వుంది. అది రాజ్యాంగం ప్రసాదించిన హక్కు, వాక్ స్వాతంత్ర్యంలో భాగం. 'రాజ్యాంగాన్ని రక్షించాలని 'నినదించే రచయితలు దానికి వ్యతిరేకంగా ఫత్వాలు జారీచేయడమేమిటి!? తమ డిమాండ్లు ఏమైనా ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి సాధించుకోవాలి తప్ప సాటి రచయితల మీద విరుచుకుపడడమేమిటి!? స్వరాష్ట్రం వచ్చినా ఇంకా వివక్షకు గురవుతున్నామంటే దానికి పదేళ్ళు పాలించిన తమ రాజకీయ నాయకత్వానిదే బాధ్యత తప్ప, పరాయి రాష్ట్రం వారెలా అవుతారు!?అందులోను పదేళ్ల పాటు ముఖ్యమంత్రి చెవిదగ్గరే వున్న రచయితకు ఆ రోజుల్లో ఈ వివక్ష గుర్తుకు రాలేదా!? మరొకాయన సాహిత్య అకాడమి ఛైర్మన్‌గా పనిచేస్తూ సైలెంటుగా బతికేశాడు. వాళ్ల పార్టీ ఓడిపోగానే తెలంగాణ సోయి కలిగిందా!? పదేళ్ల పాటు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉంది కాబట్టి, మాట్లాడలేదనడం, ఒక కుంటి సాకు మాత్రమే!

ఈ కొత్త రాగానికి తాళం వేయొద్దు!

గతంలో ప్రభుత్వమిచ్చే ఎటువంటి అవార్డులను స్వీకరించరాదని, సినిమాలకు రాయరాదనే నైతిక కట్టుబాటు ప్రజా రచయితలు పాటించేవారు. అక్కడనుండి అవార్డుల కోసం సాటి రచయితలతో గొడవపడే స్థితికి దిగజారామా!? ప్రగతిశీల రచయితల మీద మతోన్మాదుల దాడులు పెరుగుతున్న నేపథ్యంలో అందరినీ ఐక్యం చేసి తిప్పికొట్టాల్సిన కాలంలో, ఇలాంటి వాదనలతో చీలికలు పెంచడం ఎవరి ప్రయోజనాలకు ఉపయోగపడుతుంది!? తెలంగాణకు చెందిన కవులు, కళాకారులు, రచయితలు, మేధావులు ఎవరూ ఈ కొత్త రాగానికి తాళం వేసి, అనవసర విద్వేషాలకు గురికాకుండా, బలికాకుండా జాగ్రత్త పడాలి. రాష్ట్రాలుగా విడిపోయినా, తెలుగు వారిగా కలసే వుందామనే నినాదానికే కట్టుబడి వుండాలి. తమ కలాలు, గళాలను ప్రజలకు పునరంకితం చేసే లక్ష్యంతో ఐక్యం కావాలి.

## ఏపీలో మూతబడ్డ వైన్ షాపులు



**అమరావతి,:** ఏపీలోని చాలా ప్రాంతాల్లో వైన్ షాపులు బంద్ అయ్యాయి. వైన్ షాపుల్లో పని చేసే కాంట్రాక్టు ఉద్యోగుల కాలపరిమితి గత నెలతో ముగిసింది. అయితే మరో 10 రోజుల పాటు షాపులను తెరవాలని కాంట్రాక్టు ఉద్యోగులను ప్రభుత్వం కోరగా, ప్రైవేట్ వైన్ షాపులు వస్తున్నాయని 10 రోజుల తర్వాత తమ ఉద్యోగాలు ఉండవనే కారణంతో విధుల్లోకి రాలేమని తెలిపారు. ఈ నేపథ్యంలో ఏపీ వ్యాప్తంగా వైన్ షాపులు మూతపడ్డాయి. అక్టోబర్ 12 నుంచి కొత్త ఎక్సైజ్ పాలసీ ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా కొత్త వైన్ షాపులు ఏర్పాటు కానున్నాయి. వైన్ షాపులకు దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైంది. దరఖాస్తులను ఆన్ లైన్, ఆఫ్ లైన్ రెండు విధానాల్లో స్వీకరిస్తున్నారు. ఈ నెల 11న మొత్తం 3,396 వైన్ షాపులకు లాటరీ తీస్తారు. టెండర్ దరఖాస్తు రుసుము రూ. 2 లక్షలు కాగా వైన్ షాపులు దక్కించుకున్న వారు లైసెన్స్ ఫీజుల కింద రూ. 50 నుంచి 85 లక్షల వరకు చెల్లించాల్సి ఉంటుంది.

## ప్రజలను మోసం చేయడంలో బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు



**అమరావతి,:** ప్రజలపై విద్యుత్ భారాన్ని మోపేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. చంద్రబాబు మళ్లీ ప్రజలను మోసం చేస్తున్నారు. ప్రజలను మోసం చేయడంలో బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు అని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు. ఎన్నికలకు ముందు విద్యుత్ చార్జీలు పెంచబోమని చెప్పారు. ప్రతిసారి ఎన్నికల ముందు ఒక మాట ఎన్నికల తర్వాత మరో మాట మాట్లాడటం అలవాటే. విద్యుత్ ఛార్జీలపై ఎప్పుడు నేను చెప్పాను అని ప్రశ్నిస్తున్నారు. పులివెందులలోనే ప్రజల ముందే విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని చెప్పారు. కానీ విద్యుత్ చార్జీలపై విలేకరుల సమావేశంలో ఆయన ఇచ్చిన హామీని గుర్తు చేయగా తాను అలా అనలేదని చెప్పారు. వంద రోజులు పూర్తికాగానే విద్యుత్ పిడుగును ప్రజలపై వేశారు. విద్యుత్ చార్జీలకు సంబంధించి డిస్కమ్ లు ప్రతిపాదనలు చేశాయి. అంటే ఇక ప్రభుత్వం వాటికి ఆమోదం తెలపడమే తరువాయి. ఈ ప్రతిపాదనల ప్రకారం యూనిట్ ధర గణనీయంగా పెరగనుంది. దీనివల్ల వినియోగదారులపై రూ.8 వేల 100 కోట్ల మేర అధికంగా భారం పడనుంది. విద్యుత్ చార్జీల పెరుగుదల వల్ల అన్ని విధాలా ప్రజలు ఇబ్బందులు పడతారు అని కాకాణి గోవర్ధన్ రెడ్డి తెలిపారు.

## లడ్డూపై సీబీఐ దర్యాప్తుకు సర్కార్ ఓకే- సిట్ విచారణకు బ్రేక్..!




**అమరావతి,:** ఏపీలో తిరుమల లడ్డూ తయారీలో వాడిన నెయ్యి కల్తీ అయిందన్న ఆరోపణల నేపథ్యంలో టీటీడీ ఫిర్యాదు మేరకు జరుగుతున్న సిట్ దర్యాప్తుకు బ్రేక్ పడింది. ఈ మేరకు ఇవాళ తిరుమలలో పర్యటించిన డీజీపీ ద్వారకా తిరుమలరావు కీలక ప్రకటన చేశారు. సిట్ దర్యాప్తును నిలిపేస్తున్నట్లు తెలిపిన డీజీపీ.. అందుకు గల కారణాలను కూడా వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఎల్లుండి సుప్రీంకోర్టులో జరిగే విచారణ కూడా కీలకంగా మారిపోయింది. తిరుమల లడ్డూ విషయంలో రాజకీయాలు చేయొద్దంటూ సీఎం చంద్రబాబుకు సుప్రీంకోర్టు నేరుగా అంటించిన చురకల ప్రభావం సిట్ దర్యాప్తుపైనా పడింది. చంద్రబాబు వ్యాఖ్యల తర్వాత సిట్ దర్యాప్తు ప్రారంభం కావడంపై సుప్రీంకోర్టు స్వయంగా అనుమానాలు వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో పిటిషనర్ల డిమాండ్ మేరకు లడ్డూ నెయ్యి కల్తీ వ్యవహారంపై స్వతంత్ర దర్యాప్తు సంస్థతో లేదా సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలన్న అంశంపై సుప్రీంకోర్టు ఎల్లుండి నిర్ణయం తీసుకోనుంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో సిట్ దర్యాప్తు కొనసాగిస్తే తలెత్తే పరిణామాలపై అంచనా వేసుకున్న ప్రభుత్వం దానికి బ్రేక్ వేసింది. ఈ మేరకు ఇవాళ తిరుమలలో డీజీపీ కీలక వ్యాఖ్యలు చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ లాయర్లు చేసిన సూచన మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. సుప్రీం ఎల్లుండి ఇచ్చే ఆదేశాల తర్వాత సిట్ దర్యాప్తుపై తదుపరి నిర్ణయం తీసుకుంటామని డీజీపీ తేల్చిచెప్పేశారు. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం కూడా సీబీఐ దర్యాప్తుకు అభ్యంతరాలు లేదని చెప్తున్న నేపథ్యంలో సిట్ దర్యాప్తు నిలిపివేత ప్రాధాన్యం సంతరించుకుంది.

## గ్రామాలు అభివృద్ధి చెందకుండా వికసిత్ భారత్ అసాధ్యం



దిల్లీ: దేశంలోని గ్రామాలు అభివృద్ధి కాకుండా వికసిత్ భారత్ లక్ష్యం చేరుకోవడం సాధ్యం కాదని కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ గిరీశ్ చంద్ర ముర్ము పేర్కొన్నారు. 2047 నాటికి దేశం అభివృద్ధి చెందిన దేశంగా అవతరించడంలో గ్రామీణ భారతం కీలకమని వ్యాఖ్యానించారు. సమాఖ్య వ్యవస్థలో అధికార వికేంద్రీకరణ ఇంకా పూర్తి స్థాయిలో జరగలేదని, గ్రామ సభలు, స్థానిక సంస్థలకు ఇంకా తగిన గుర్తింపు లభించడం లేదని చెప్పారు. 'క్షేత్రస్థాయిలో అభివృద్ధి జరగకుండా.. వికసిత్ బారత్ లక్ష్యాన్ని చేరుకోవడం సులువు కాదు. దేశంలోని 50 శాతం జనాభా ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లోనే నివసిస్తోంది. ప్రభుత్వ పాలన, వారి అభివృద్ధి, వారి పాలనాధికారాలు, వారికి తగిన వనరులు అందించకుండా.. అభివృద్ధి చెందిన దేశంగా అవతరించాలన్న లక్ష్యం అందుకోవడం సాధ్యం కాదు. మన ప్రధాని చెప్పినట్లు ఒక్కొక్కరూ ఒక్కో అడుగు వేస్తే 140 కోట్ల అడుగులు అవుతాయి. అందుకే ప్రజల భాగస్వామ్యం చాలా కీలకం" అని కాగ్ అన్నారు. దేశంలో 2.60 లక్షల పంచాయతీలు, 7 వేల స్థానిక సంస్థలు ఉన్నాయని గిరీశ్ చంద్ర ముర్ము అన్నారు. స్థానిక సంస్థలను సమర్థంగా తీర్చిదిద్ది ప్రభుత్వ పథకాలు అందేలా చూడడం అనేది దేశానికి చాలా మంచిదని చెప్పారు. స్థానిక సంస్థలను బలోపేతం చేయకుండా సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను చేరుకోవడం సాధ్యం కాదన్నారు. స్థానిక సంస్థలకు వెళ్లే నిధుల విషయంలో అకౌంటింగ్, ఆడిటింగ్‌ది కీలక భూమిక అని పేర్కొన్నారు. కాబట్టి సరైన అకౌంటింగ్ విధానాలను పాటించని మున్సిపల్ కార్పొరేషన్‌లకు నిధులు సమీకరించే అనుతులు ఇవ్వకూడదని చెప్పారు. స్థానిక సంస్థలు సరైన అకౌంటింగ్, ఆడిట్ విధానాలు పాటించేలా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలపై కూడా ఉందన్నారు.

## రాజకీయాలకు దేవుడ్ని, మతాన్ని వాడుకుంటావా బాబు



తాడేపల్లి: ముఖ్యమంత్రి చంద్రబాబు వంటి వెన్నుపోటుదాడులు రాజకీయ లబ్ధి కోసం దేవుడిని, మతాన్ని వాడుకుంటారన్ని అన్నారు వైఎస్సార్‌సీపీ ఎంపీ విజయసాయి రెడ్డి. ఇదే సమయంలో చంద్రబాబు రాజకీయ అజ్ఞాని అంటూ ఘాటు విమర్శలు చేశారు. ఎంపీ విజయసాయిరెడ్డి ట్విట్టర్ వేదికగా..'హిందూ మతాన్ని నమ్మడం, వాడుకోవడం.. ఈ రెండు వేరు వేరు. నిజమైన హిందువు.. దేవుని, హిందూ మతాన్ని నమ్ముకుంటాడు. రాజకీయ అజ్ఞాని, చంద్రబాబు లాంటి వెన్నుపోటుదారులు రాజకీయం చేసి లబ్ధి పొందాలనుకునే వాళ్లు, దేవుడినీ, మతాన్ని వాడుకుంటారు' అంటూ ఘాటు విమర్శలు చేశారు.

# పడిపోతున్న డిపాజిట్లు



తినమరిగిన కోడి ఇల్లెక్కి కూసిందన్నట్టుంది కేంద్ర సర్కార్ తీరు. గత 10 ఏండ్లుగా ఫ్రీ మార్కెట్ పేరుతో స్టాక్ మార్కెట్లకు అనుకూలంగా ప్రచారం ప్రారంభించింది. బ్యాంకింగ్ రంగ సంక్షోభానికి ఇది దారితీసింది. మొన్న బడ్జెట్పై జరిగిన చర్చకు సమాధానమిస్తూ నిర్మలా సీతారామన్ మధ్య తరగతి ప్రజలు చాలా స్మార్ట్గా తయారయ్యారని, తమ సేవింగ్స్ను స్టాక్ మార్కెట్లకు, రియల్ ఎస్టేట్కు మళ్లిస్తున్నారని అన్నారు. వారికి లాభం చేకూరేలా లాంగ్ టర్మ్ క్యాపిటల్ గెయిన్స్ ఇండెక్సేషన్ పునరుద్ధరిస్తున్నా మని అన్నారు. అదే నేడు బ్యాంకులకు ఉరితాడయ్యింది. ఇదంతా దాచి 'బండికి రెండు చక్రాలు ఎలాగో బ్యాంకింగ్ రంగానికి డిపాజిట్లు, రుణాలు కూడా అటువంటివే. దేశ ఆర్థిక వ్యవస్థకు అత్యంత కీలకమైన బ్యాంకింగ్ రంగం సజావుగా సాగాలంటే డిపాజిట్లు, రుణాల నడక కూడా సక్రమంగా ఉండాలి' అంటూ కొద్ది రోజుల క్రితం రిజర్వు బ్యాంకు గవర్నర్ శక్తికాంత దాస్ సుద్దులు వల్లిస్తున్నారు. బ్యాంకింగ్ రంగం డిపాజిట్ల సంక్షోభం ఎదుర్కుంటోందంటూ వార్తలు వచ్చిన నేపథ్యంలో జరిగిన రిజర్వుబ్యాంకు బోర్డు సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. డిపాజిట్లకు, రుణాలకు మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించాలని, డిపాజిట్లుగా వచ్చిన నిధులను అవసరమైన వారికి రుణాలుగా ఇవ్వాలని ఉచిత సలహా పడేశారు. ఈ సమావేశానికి హాజరైన ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ డిపాజిట్ల సేకరణ కోసం ఆకర్షణీయమైన, వినూత్న పథకాలను ప్రవేశ పెట్టాలని చెప్పడంతో పాటు, మరికొన్ని సూచనలు చేశారు. రిజర్వుబ్యాంకు తాజాగా విడుదల చేసిన గణాంకాల ప్రకారం జూన్ 2023 నాటికి మొత్తం దేశీయ డిపాజిట్లు 4.8 శాతం తగ్గినట్టు నివేదిక పేర్కొంది. 1995 తరువాత వార్షిక డిపాజిట్లలో ఈ స్థాయి తగ్గుదల నమోదు కావడం ఇదే మొదటిసారి. గత ఏడాది 43.5 శాతంగా ఉన్న కరెంటు అకౌంట్, సేవింగ్స్ అకౌంట్ (సిఎఎస్ఎ) డిపాజిట్లు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 41 శాతానికి తగ్గాయి. ఇది దాదాపుగా కరోనా వ్యాప్తికి ముందున్న సంవత్సరాలకు సమానం! రిజర్వు బ్యాంకుతో పాటు ఎస్బీఐ నివేదిక కూడా ఈ విషయాన్ని స్పష్టం చేస్తోంది.

రానున్న రోజుల్లో ఈ క్షీణత మరింతగా కొనసాగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ స్థాయిలో బ్యాంకుల్లో డిపాజిట్లు తగ్గడానికి దారితీసిన అసలైన కారణాలను రిజర్వుబ్యాంకు గానీ, ప్రభుత్వంగానీ గుర్తించిందా అన్నదే అసలైన ప్రశ్న! ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో (ఏప్రిల్ నెలలో) రిజర్వుబ్యాంకు విడుదల చేసిన నివేదిక ప్రకారమే మన దేశంలో పొదుపు గణనీయంగా పడిపోయింది. దేశంలోని కుటుంబాల నికర పొదుపు 47 ఏండ్ల కనిష్టానికి పడిపోయిందని ఆ నివేదికలో రిజర్వుబ్యాంకే పేర్కొంది. 2022లో దేశ జిడిపిలో 7.3 శాతంగా ఉన్న పొదుపు 2023లో 5.3 శాతానికి పడిపోయింది. బ్యాంకుల డిపాజిట్లతో పాటు స్టాక్స్ను కూడా పరిగణలోకి తీసుకుని ఈ పొదుపు లెక్కలను ఆర్బీఐ రూపొందించడం గమనార్హం. ఆ నివేదికలోనే కుటుంబాల అప్పులు గణనీయంగా పెరుగుతున్నాయని కూడా ఆర్బీఐ పేర్కొంది. 2023 ఆర్థిక సంవత్సరంలో ఈ రుణాల మొత్తం దేశ జీడీపీలో 5.8 శాతంగా ఉంది. 1970 తరువాత కుటుంబాల రుణం ఈ స్థాయిలో పెరగడం ఇది రెండోసారి! అప్పులు పెరిగితే కష్టపడి సంపాదించినదంతా దానిని తీర్చడానికే సరిపోతుందన్న విషయం ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఇక పొదుపు చేయడానికి అవకాశం ఎక్కడిది? ఒకప్పుడు పొదుపు చేయడమంటేనే వివిధ దేశాల్లోని ప్రజలు ఇండియాను గుర్తుచేసుకునేవారు. చుక్కలను దాటి పరుగులు తీస్తున్న ధరలు ఆ పరిస్థితిని మార్చివేస్తున్నాయి. కనీస అవసరాలను తీర్చుకోవడానికే సామాన్యులు అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఇటీవల విడుదలైన ఒక నివేదిక సామాన్యులపై ధరాఘాతం ఏ స్థాయిలో ఉందో తెలియచేస్తోంది. దేశ వ్యాప్తంగా వివిధ నగరాల్లో ఈ సంస్థ చేసిన అధ్యయనం ప్రకారం నిత్యావసరాల కోసం 2022వ సంవత్సరం ఏప్రిల్, మే, జూన్ (త్రైమాసికం)లో చేసిన ఖర్చుకంటే ఈ ఏడాది జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలల్లో 18 శాతం అధికంగా భారతీయ కుటుంబాలు ఖర్చు చేశాయి. ద్రవ్యోల్బణాన్ని అదుపు చేశామని ప్రభుత్వం ప్రకటిస్తున్నప్పటికీ క్షేత్ర స్థాయిలో భిన్నమైన పరిస్థితులున్నాయని ఈ నివేదికలో పేర్కొన్నారు. పిల్లల చదువులు, పెళ్లిళ్లు, ఇంటి అద్దెలు, విద్య, వైద్యం ఇలా అన్నీ తడిసి మోపెడవుతున్నాయి. పెరిగిన ఖర్చులకు తగ్గట్టుగా ప్రజల నిజ వేతనాలు పెరగడం లేదన్నది సుస్పష్టం. కొంచెం అటుఇటుగా పట్టణ ప్రాంతాలతో పాటు, గ్రామీణ ప్రాంతాల్లోనూ కొనసాగుతున్న ఈ పరిస్థితులను మార్చాలంటే ప్రజల జీవన ప్రమాణాలు పెంచాలి. అధిక ధరలకు కళ్లెం వేయాలి. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెద్దఎత్తున కల్పించాలి. అప్పుడే ప్రజల చేతుల్లో డబ్బు ఉంటుంది. పొదుపు చేయడం సాధ్యమవుతుంది. ఈ చర్యలు తీసుకోకుండా వడ్డీ రేట్లను పెంచినా ఫలితం శూన్యం!

# సహనభావమే సనాతనధర్మం



వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన తిరుమల తిరుపతి దేవస్థానంలో కోట్లాది హిందువులు మహా ప్రసాదంగా స్వీకరించే లడ్డూ తయారీలో వినియోగించే నెయ్యిలో కల్తీ జరిగిందని, అందులో ఫారిన్ ఫ్యాట్స్ కలగలిసి ఉన్నట్లు రూఢి అవ్వడంతో యావత్ హిందూ సమాజం దిగ్భ్రాంతికి గురయ్యింది. ఈ విషయాన్ని స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించడం, టీటీడీ దేవస్థానం ఈవో కూడా ధ్రువీకరించడంతో మాజీ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి, టీటీడీ మాజీ చైర్మన్లు వైవి సుబ్బారెడ్డి, కరుణాకరరెడ్డిలు వరుస ప్రెస్‌మీట్లు పెట్టి ఇదంతా చంద్రబాబు చేస్తున్న రాజకీయ కుట్ర అని చెబుతూ, చేసిన తప్పుని కప్పిపుచ్చుకోవడమే కాకుండా ఎదురు దాడికి దిగే ప్రయత్నం చేశారు. జరిగిన తప్పిదాన్ని సరిచేయడానికి, శ్రీవారి లడ్డూ ప్రసాదాలు, ఇతర నైవేద్యాలు పవిత్రతను పునరుద్ధరింపచేసేందుకు శుద్ధి, శాంతి హోమాలను టీటీడీ నిర్వహించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ అపవిత్రత ఎవరివల్ల, ఎందుకు జరిగిందనే విషయాన్ని విచారించడానికి ఐజి స్థాయి అధికారి నేతృత్వంలో సిట్ ఏర్పాటుకు ఆదేశించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ 11 రోజుల ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టారు. శతాబ్దాలుగా శ్రీవారి కొండపై ఎప్పుడూ జరగని అపచారాలు వైసీపీ ప్రభుత్వంలో జరిగాయి. లడ్డూ, అన్నప్రసాదాల నాణ్యత విషయంలోనూ, శ్రీవాణి ట్రస్ట్ ద్వారా చేసిన అవినీతి, భక్తుల తలనీలాల లావాదేవీలు, ప్రోటోకాల్ దర్శనాలను విచ్చలవిడిగా వినియోగించుకోవడం... ఇలా అన్ని విధాలుగా టీటీడీని ఒక వ్యాపార కేంద్రంగా చేశారు. ఇవే కాకుండా రాష్ట్రంలో దేవాలయాలపై దాడులు, రథాల దగ్ధం, హిందూ దేవుళ్లపై చులకన వ్యాఖ్యలు రాష్ట్ర ప్రజలందరినీ బాధించాయి. పైగా మాజీ అదనపు అడ్వకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్ రెడ్డి, నటుడు ప్రకాష్‌రాజ్ లాంటి వారు జరుగుతున్న పరిణామాలపై వెటకారంగా మాట్లాడడం, వక్రభాష్యం చెప్పడం హిందూ ధర్మం పాటించే వారి మనసులనూ కలిచి వేసాయి. సనాతన ధర్మాన్ని, హిందూ దేవుళ్లు-దేవతలను, సాంప్రదాయాలను కించపరచడం, చులకనగా మాట్లాడంపై పవన్ కళ్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సీరియస్ అంశాలను, ఎంతోమంది మనోభావాలతో ముడిపడి ఉన్న అంశాలను మాట్లాడే సమయంలో జాగ్రత్త వహించాలని, అదే విధంగా సనాతన ధర్మానికి భంగం వాటిల్లితే ఖచ్చితంగా మాట్లాడతామని హెచ్చరించారు. సనాతన ధర్మానికి హాని కలిగితే హిందువులందరూ కలిసికట్టుగా మాట్లాడాలని, మౌనం వహించడం మంచిది కాదన్నారు. మన దేశంలో ఇతర మతాలను విమర్శించాలంటే భయపడేవారు కూడా హిందూ ధర్మాన్ని విమర్శించడాన్ని హీరోయిజంగా భావిస్తున్నారు. లౌకికవాదం పేరుతో కొంతమంది అనాదిగా ఈ వికృత చేష్టలకు పాల్పడుతూనే ఉన్నారు. భావప్రకటనా స్వేచ్ఛ ముసుగులో ఇష్టారీతిన వ్యాఖ్యానించడం, మెజారిటీ ప్రజల మనోభావాలను కించపరచడం... ఎవరైనా ఎదురు తిరిగితే కులాలు, మతాలు, రాజ్యాంగ హక్కుల గోడల వెనుక దాక్కోవడం అలవాటైపోయింది. వాస్తవానికి హిందూ మత పెద్దలు చెబుతున్న దాని ప్రకారం.. హిందూ ధర్మం, సనాతన ధర్మం వేర్వేరు కాదు. హైందవ ధర్మం, సనాతన ధర్మం కవల పిల్లల వంటివి. అయితే, హైందవ ధర్మం కాలానుగుణంగా మార్పులను స్వీకరిస్తుంది.

త్రేతాయుగంలో ఉన్న జీవన విధానాన్ని కలియుగంలో పాటించడానికి కుదరదు. యుగ ధర్మాన్ని బట్టి మారుతూ ఉండేది హైందవ ధర్మం. కానీ, ఈ ధర్మాలకు మూలం సనాతన ధర్మం. ఇది ఎప్పటికీ ఒకేలా ఉంటుంది. కొన్ని తరాలుగా మతం పేరుతో ఎన్ని యుద్ధాలు జరిగినా, హిందూ మతం మానవీయ కోణంలో మారుతూనే ఉంది. వేల ఏళ్ల చరిత్ర కలిగిన మన భారతీయ సమాజం సంప్రదాయం ముసుగులో ఉండే అనేకమైన దురాచారాలను కాలానుగుణంగా తొలగించుకుని, మార్పులు చేసుకుని ముందుకు సాగుతూనే ఉంది. ఎటువంటి భావజాలాన్నైనా ఇముడ్చుకోగలిగే సంప్రదాయం ఒక్క మన దేశంలోనే ఉంది. దేవుడు లేదని వాదించిన చార్వాకుడిని కూడా మన హైందవ సంస్కృతిలో భాగస్వామిని చేసాం. ఋషిగా పూజించాం. ఇది ప్రపంచంలో ఏ మతంలోనూ సాధ్యం కాదు. అనేక రకాలైన మతాలను, భావాలను, సంస్కృతులను ఏ రకమైన ఇబ్బంది లేకుండా ఇముడ్చుకోగలిగింది మన దేశం. హైందవులు అయినా కూడా అయ్యప్ప స్వామి సన్నిధికి చేరడానికి ముందే వావర్ మసీదును దర్శించుకోవడం, దర్గాలను దర్శించుకోవడం, క్రిస్మస్ రోజున సంబరాలు చేసుకోవడం ప్రపంచంలో ఎక్కడైనా సాధ్యమా? వేల సంవత్సరాలుగా సహజీవనం అలవాటైన మన దేశంలో మాత్రమే ఇది సాధ్యం. అదేవిధంగా మతానికతీతమైన ధార్మిక చింతన ఈ దేశంలో ఉంది. కొన్ని అఘాయిత్యాలు ఇంకా జరుగుతున్నా మన దేశంలో శాంతిభద్రతలు ఉన్నాయంటే ఇక్కడ ఉన్న కోర్టులు, చట్టాల వల్ల కాదు... అది కేవలం మన సంప్రదాయంలో ఉన్న కుటుంబ వ్యవస్థ, కట్టుబాట్ల వల్లనే. ప్రపంచ తత్వవేత్త, పురావస్తు శాస్త్రవేత్త, జర్మన్ సైంటిస్ట్ 'ఆర్నాల్డ్ టాన్బీ' పరిశోధన ప్రకారం ప్రపంచంలోని 28 ప్రాచీన సంస్కృతులు గల దేశాలలో నేటికీ సజీవ సంస్కృతి ఉన్న దేశం భారతదేశం మాత్రమే. శకులు, తురుష్కులు, మొఘలులు, సుల్తానులు, నవాబులు, షేక్‌లు, పఠాన్‌లు, పోర్చుగీస్, ఫ్రెంచ్, డచ్, బ్రిటీష్ వాళ్లు... ఇలా ఒకరి తర్వాత ఒకరు ఎన్ని దాడులు చేసినా మన సంస్కృతి, సంప్రదాయాలకు కించిత్ కూడా విఘాతం కలిగించలేకపోయారు. ఇది కేవలం పరమత సహనాన్ని ప్రభోదించే సనాతన ధర్మం గొప్పతనం. సనాతన ధర్మం అంటే.. ఎప్పటికీ మారని, నిత్యమైన జీవన విధానం అని అర్థం. వేదాలు ఎంత ప్రాచీనమైనవో సనాతన ధర్మం అంత ప్రాచీనమైనది. అటువంటి సనాతన ధర్మాన్ని, హిందూ సాంప్రదాయాలను సెక్యులరిజం పేరుతో కొంతమంది హేళన చేస్తున్నా, జగన్‌రెడ్డి లాంటి పాలకులు విచ్ఛిన్నం చేయాలని ప్రయత్నిస్తున్నా మౌనంగా ఉండడం హిందువులకే కాదు... సర్వమత సహనాన్ని కాంక్షించే వారికి, మన దేశ ఔన్నత్యాన్ని ముందు తరాలకు అందించాలనుకునే వారికి కూడా భావ్యం కాదు. మన దేశ భవిష్యత్తుకి కూడా క్షేమకరం కాదు.

# ఇజ్రాయెల్ అధినేత తెంపరితనం



పశ్చిమాసియాలో పరిస్థితులు పూర్తిగా గాడితప్పాయి. సుమారు ఏడాదిగా గాజా ప్రాంతంపై యుద్ధం కొనసాగిస్తూ, ఆ ప్రాంతాన్ని స్మశానంగా మార్చివేసిన ఇజ్రాయెల్ ఇప్పుడు హెజ్బొల్లాపై దాడుల నెపంతో లెబనాన్‌లో విధ్వంసం సృష్టిస్తోంది. హమాస్‌కు మద్దతుగా తమ దేశ ఉత్తర భూభాగంపై అడపాదడపా దాడులు కొనసాగిస్తూ జననష్టం కలిగిస్తున్న హెజ్బొల్లా ఉగ్రవాద సంస్థను తుదముట్టించేందుకు పదిహేను రోజుల కిందట పేజర్, వాకీటాకీలతో దాడులు జరిపిన ఇజ్రాయెల్, తాజాగా దాడులు తీవ్రతరం చేసింది. మూడు రోజుల కిందట బాంబుల వర్షం కురిపించి, హెజ్బొల్లా అధినేత హసన్ నస్రల్లాను హతమార్చింది. ఆ మరునాడే మరోసారి దాడి జరిపి కీలక నేత నబిల్ కౌక్‌ను మట్టుబెట్టింది. ఉగ్రవాద నేతలను హతమార్చే క్రమంలో ఇజ్రాయెల్ బీరుట్, సైదా, మరజుయాన్, టైర్, జహరాని తదితర నగరాల్లో అపారమైన ఆస్తి, ప్రాణనష్టాలకు పాల్పడింది. తాజా పరిణామాలతో పశ్చిమాసియాలో పరిస్థితి మరింత దిగజారింది. గత రెండు వారాలుగా లెబనాన్ పై ఇజ్రాయెల్ జరుపుతున్న దాడుల్లో వెయ్యిమంది వరకూ మరణించినట్లు అంచనా. ఇక గత ఏడాది కాలంగా గాజాపై ఇజ్రాయెల్ జరుపుతున్న దాడుల్లో ఇప్పటివరకూ అసువులు బాసినవారి సంఖ్య 41 వేలకు పైమాటే. ఈ నేపథ్యంలో ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు యుద్ధకాంక్ష మితిమీరుతోందని, పశ్చిమాసియా అగ్నిగుండంలా మారడానికి ఆయన అనుసరిస్తున్న విధానాలే కారణమని ప్రపంచ దేశాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొనేందుకు న్యూయార్క్ వచ్చిన నెతన్యాహూ, అక్కడి నుంచే నస్రల్లా హత్యకు తమ దళాలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం ఆయన తెంపరితనానికి నిదర్శనం. ఈ దారుణ హింసకు ఇకనైనా స్వస్తి పలకాలంటూ ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెర్రస్ పిలుపునిచ్చి పట్టుమని పదిరోజులు కాకముందే ఇజ్రాయెల్ మరొకసారి పెనుదాడులను పాల్పడటం ప్రపంచ దేశాలను నివ్వెరపరుస్తోంది. హమాస్ -ఇజ్రాయెల్ మధ్య పోరు మొదలైనప్పటి నుంచీ మిత్రదేశమైన ఇజ్రాయెల్‌కు కొమ్ము కాస్తూ వస్తున్న అమెరికా, తాజాగా బీరుట్‌పై దాడులనూ వెనకేసుకువచ్చింది. అంతేకాకుండా, ఒకవైపు ఇజ్రాయెల్ వైమానిక సేన హెజ్బొల్లా దళాలపై విరుచుకుపడుతుంటే, సిరియాలో ఉన్న అమెరికా దళాలు వైమానిక దాడులు నిర్వహించి, 37 మంది ఉగ్రవాదులను మట్టుబెట్టినట్లు ప్రకటించుకున్నాయి. హెజ్బొల్లా-ఇజ్రాయెల్ శత్రుత్వం ఈనాటిది కాదు. నలభైయ్యేళ్ల క్రితం పురుడుపోసుకున్న హెజ్బొల్లా.. ఇరాన్ అండదండలతో బలోపేతమై, ఇజ్రాయెల్‌కు కంట్లో నలుసులా మారింది. మాదక ద్రవ్యాల రవాణాలో కీలక పాత్ర నెరపుతూ ఆర్థికంగానూ నిలదొక్కుకుని, రెండు లక్షలకు పైగా రాకెట్లను సమకూర్చుకుంది. ఆరంభంలో లెబనాన్‌కు మాత్రమే పరిమితమైన హెజ్బొల్లా తదనంతర కాలంలో తన కార్యకలాపాలను అనేక దేశాలకు విస్తరించింది. దక్షిణ అమెరికాలోని పలు దేశాలు హెజ్బొల్లాకు ఆర్థిక చేయూతను అందిస్తున్న విషయం గమనార్హం. ఇజ్రాయెల్ తాజా దాడుల్లో కీలక నేతలను కోల్పోయిన హెజ్బొల్లా తనకు వెన్నుదన్నుగా ఉన్న షాడో యూనిట్లను రంగంలోకి దించనున్నట్లు వినవస్తున్న కథనాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ యూనిట్లు అనేక దేశాల్లో విస్తరించి ఉన్నాయి. హైకమాండ్ నుంచి ఆదేశాలు అందిన వెంటనే ఆయా దేశాల్లో ఉన్న ఇజ్రాయెల్ పౌరులను హతమార్చడం వీటి పని. పశ్చిమాసియాలో పరిస్థితులు మరింత దిగజారడంతో దాని ప్రభావం చమురు మార్కెట్లపైనా పడింది. నస్రల్లా హత్యకు ప్రతీకారం తీర్చుకుంటామని ఇరాన్ ఇప్పటికే ప్రకటించిన నేపథ్యంలో, ఆ దేశం నేరుగా యుద్ధంలోకి దిగితే చమురు సరఫరా సమస్యాత్మకంగా మారే ప్రమాదం ఉంది. హమాస్, హెజ్బొల్లా, హూతీలపై ముప్పేట దాడి చేస్తున్న ఇజ్రాయెల్‌ను కట్టడి చేసేందుకు చమురు సరఫరాకు కీలకమైన హర్మూజ్ జలసంధిని మూసివేయాలనే యోచనలో ఇరాన్ ఉన్నట్లు తెలుస్తోంది. అదే జరిగితే చమురు ధరలు ఆకాశాన్నంటడం ఖాయం. ఇప్పటికే నస్రల్లా హత్యానంతరం బ్రెంట్ క్రూడ్ ఆయిల్ పీపా ధర 72 డాలర్లు దాటేసింది. ఈ ధరల పెరుగుదల అక్కడితో ఆగబోదని మార్కెట్ విశ్లేషకులు అంటున్నారు. ఈ నేపథ్యంలో లెబనాన్‌ను మరో గాజాలా మార్చకముందే నెతన్యాహును అదుపు చేసేందుకు ప్రపంచ దేశాల నేతలంతా ఒక్కతాటిపైకి రావలసిన అవసరం ఉంది. లేదంటే ఈ మారణహోమం ఇంతటితో ఆగదన్నమాటే.